RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:162 MONDAY, NOVEMBER 23, 2026 PAGES:12 COST: 2/-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :162 సోమవారం, నవంబర్ 23, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# తెలంగాణ రాజకీయ రణరంగం..




## త్రిముఖ పోరులో ఎవరి వ్యూహం వారిదే....?

## అధికారం నిలబెట్టుకోవాలని కాంగ్రెస్.. పూర్వవైభవం కోసం బీఆర్ఎస్.. పాగా వేయాలని బీజేపీ పావులు.

## ప్రజల నాడి పట్టేదెవరు.. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయం ఏ మలుపు తిరగనుంది?

**తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ:** తెలంగాణ రాజకీయ ముఖ చిత్రం రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతోంది. రాష్ట్రంలో ప్రధానంగా మూడు రాజకీయ శక్తుల మధ్య త్రిముఖ పోరు స్పష్టంగా కనిపిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఒకవైపు సంక్షేమం, అభివృద్ధి మంత్రంతో ముందుకు సాగుతుండగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తిరిగి ప్రజల్లోకి వెళ్లి తన మిగతా2లో



# 500 రోజుల్లో 'కారు' జోరు.. కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్..

- లక్షాధికారులను చేస్తే రాజకీయ సన్యాసం.. రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్..!
- 420 హామీలతో దగా.. సంక్షేమం సున్నా అభివృద్ధి గుండు సున్నా అంటూ ఓరుగల్లు వేదికగా నిప్పులు
- సొంత మంత్రులు, ఎమ్మెల్యేలే అవినీతి అంటున్నారని ఎద్దేవా.. 2028లో కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని ధీమా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి వరంగల్ జిల్లా:** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, మరో 500 రోజుల్లో గులాబీ దళం మళ్లీ అధికార పీఠాన్ని అధిష్ఠించడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. 2028లో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ జనచైతన్య బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు. ఓరుగల్లు గడ్డపై మిగతా12లో



# మంచిని మైక్‌లో.. చెడును చెవిలో చెప్పండి..

## పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితబోధ.. 299 టీఎంసీల ఒప్పందంపై బీఆర్ఎస్‌పై ఫైర్..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పల్నాడు వాటర్ గ్రిడ్ పథకం కేసీఆర్, వైఎస్ జగన్ హయాంలో 2022లోనే ప్రారంభమైందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ. 1,580 కోట్లకు సంబంధించిన జీవో కూడా అప్పుడే వచ్చిందని వివరించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారని, 299 టీఎంసీల నీటి వినియోగానికి మిగతా2లో

# బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఇబ్బందికర పరిస్థితి

## కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు..!




**తెలంగాణ పత్రిక ప్రతినిధి వరంగల్:** బీఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ కార్యక్రమాల్లో కేవలం కేటీఆర్‌ను మాత్రమే అధినేత కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటూ కేటీఆర్ తిరుగుతుండగా హరీష్ రావుకు మాత్రం తగిన అవకాశాలు రావడం లేదని పేర్కొన్నారు. జిల్లాలలో స్వయంగా వెళ్లి పార్టీ కార్యక్రమాలు నిర్వహించే పరిస్థితిని పార్టీ ఆయనకు మిగతా2లో

# చైనా సరిహద్దు గ్రామాల్లో మారిన రూపురేఖలు

## జనాభా పెరుగుతోందన్న అమిత్ షా..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చైనా సరిహద్దులోని గ్రామాల్లో జనాభా గణనీయంగా పెరుగుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని చైనా సరిహద్దుకు ఆనుకుని ఉన్న నలభై గ్రామాల్లో ప్రజలు తిరిగి తమ స్వగ్రామాలకు చేరుకుంటున్నారని ఆయన తెలిపారు. గతంలో ఉపాధి అవకాశాలు, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆయా గ్రామాలను విడిచి వలస వెళ్లిన ప్రజలందరూ ఇప్పుడు తిరిగి సొంత ఊర్లకు వస్తున్నారని మిగతా2లో

# తాకట్టు బంగారానికి ధరల పతనం దెబ్బ

## గోల్డ్ లోన్ కంపెనీల్లో వణుకు.. సామాన్యులపై వడ్డీలు, మార్జిన్ కాల్ భారం..?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** అంతర్జాతీయ పరిణామాలు, మార్కెట్ ఒడుదొడుకుల ప్రభావంతో బంగారం ధరలు ఒక్కసారిగా కుప్పకూలడం ఆర్థిక రంగంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది ఆకాశాన్ని తాకిన పసిడి ధరలు అమాంతం దిగిరావడంతో బంగారు రుణాలు ఇచ్చే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు తీవ్ర ఒత్తిడిలో పడ్డాయి అత్యవసర పరిస్థితుల్లో




ఇంట్లోని బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి అప్పులు తీసుకున్న మధ్యతరగతి, సామాన్య కుటుంబాలు ఇప్పుడు తమ బంగారం ఎక్కడ వేలానికి వెళ్తుందోనన్న ఆందోళనలో చిక్కుకున్నాయి సాధారణంగా గోల్డ్ లోన్ సంస్థలు బంగారం మార్కెట్ విలువలో మిగతా2లో



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో విప్లవాత్మక మార్పు

**కేవలం 20 రోజుల్లోనే కలల గృహం సిద్ధం.. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కేవలం 15 నుంచి 20 రోజుల్లోనే మోడల్ ఇంటిని నిర్మించారు. షాబాద్‌లో ఈ ఇంటిని ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు.**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి నిర్మాణంలో వినూత్న ఆలోచనలను జోడిస్తున్నారు. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో ఇళ్లను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మోడల్ ఇంటిని నిర్మించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. కాల్జన్ ఫామ్‌వర్క్ టెక్నాలజీ సహాయంతో కేవలం 15 నుంచి 20 రోజుల్లోనే 2లో

# కరెంట్ బిల్లుల గందరగోళానికి చెక్..

## స్మార్ట్' బాటలో విద్యుత్ శాఖ..!

**జీడిమెట్లలో విజయవంతమైన పైలట్ ప్రాజెక్ట్.. ఆన్‌లైన్‌లోనే రీడింగ్, నేరుగా ఫోన్‌కే బిల్లులు..**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** ప్రతిరోజూ ఇంట్లో లైట్లు, ఫ్యాన్లు, వాషింగ్ మెషిన్, హీటర్, బోరు మోటారు ఇలా ఏది నడవాలన్నా కరెంట్ తప్పనిసరి. అయితే, మనం రోజుకు ఎంత విద్యుత్ వాడుతున్నామనే లెక్క మిగతా2లో

# కరువు కోరల్లో పల్లెసీమలు..



## కేంద్ర సాయం కోసం అన్నదాతల ఎదురుచూపు..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి, హైదరాబాద్:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని పల్లెసీమల్లో కరువు తాండవిస్తోంది. వ్యవసాయాధారంగా నడిచే గ్రామీణ జీవనం పూర్తిగా తల్లడిల్లుతుండగా, ఆదుకునే చేతుల కోసం అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్



# తెలంగాణ రాజకీయ రణరంగం..

ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తిరిగి ప్రజల్లోకి వెళ్లి తన పూర్వవైభవాన్ని దక్కించుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు జాతీయ పార్టీ బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగి అధికారాన్ని అందుకోవాలని పావులు కదుపుతోంది. ఈ మూడు పార్టీల ప్రస్తుత పరిస్థితులు, అవి అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలు తెలంగాణ రాజకీయాలను మరింత వేడెక్కిస్తున్నాయి.

**అధికార కాంగ్రెస్.. హామీల అమలు, పాలనపై పట్టు కోసం కసరత్తు**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అసలైన పరీక్ష నడుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల అమలును వేగవంతం చేస్తూనే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బ్యాలెన్స్ చేయడం ప్రభుత్వానికి కీలకంగా మారింది. ఒకవైపు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేస్తూ, మరోవైపు పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల కల్పన ద్వారా అభివృద్ధి బ్రాండ్‌ను నిర్మించుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే, ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం, పార్టీ శ్రేణులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పనితీరుపై సానుకూలతను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ముందున్న ప్రధాన సవాలుగా కనిపిస్తోంది.

**ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. క్యాడర్‌కు భరోసా, తిరిగి పుంజుకునే వ్యూహం**

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రలో కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. అధికారంలో లేకపోవడంతో పార్టీ క్యాడర్ చెక్కుచెదరకుండా కాపాడుకోవడం, క్షేత్రస్థాయిలో నాయకులకు భరోసా కల్పించడం ఆ పార్టీకి అత్యంత కీలకంగా మారింది. ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలులో జాప్యం వంటి అంశాలను ఎత్తిచూపుతూ ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్, గత పదేళ్ల అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేస్తూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో తన ఓటు బ్యాంకును తిరిగి సంఘటితం చేసుకునే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది.

**బీజేపీ.. ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు వ్యూహాత్మక అడుగులు**

తెలంగాణలో ప్రధాన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాలని భారతీయ జనతా పార్టీ గట్టి పట్టుదలతో ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ స్థాయి నాయకత్వం బలంతో రాష్ట్రంలో తమ పరిధిని విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఒకవైపు అధికార కాంగ్రెస్‌పై, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై సమాన స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ, రాష్ట్ర ప్రజలకు తామే సరైన ప్రత్యామ్నాయమనే సంకేతాలను పంపే ప్రయత్నం చేస్తోంది. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ నియోజకవర్గాల్లోనూ సంస్థాగత బలాన్ని పెంచుకోవడం, బలమైన నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా నిలవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది.

**ప్రజల తీర్పు ఎటువైపు?**

మొత్తంమీద తెలంగాణ రాజకీయాల్లో ఏ ఒక్క పార్టీకీ ఏకపక్ష వాతావరణం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ తన పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందా, బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్రలో రాణించి తిరిగి పుంజుకుంటుందా, లేక బీజేపీ తన వ్యూహాలతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరతీస్తుందా అనేది రాబోయే రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది. అంతిమంగా ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధికి ఎవరు పెద్దపీట వేస్తారో వారికే తెలంగాణ ప్రజలు అండగా నిలుస్తారన్నది స్పష్టం.

# మంచిని మైక్‌లో.. చెడును చెవిలో చెప్పండి..

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పల్నాడు వాటర్ గ్రిడ్ పథకం కేసీఆర్, వైఎస్ జగన్ హయాంలో 2022లోనే ప్రారంభమైందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.1,580 కోట్లకు సంబంధించిన జీవో కూడా అప్పుడే వచ్చిందని వివరించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారని, 299 టీఎంసీల నీటి వినియోగానికి కేసీఆర్ సంతకం చేయడం ఆధారంగానే ఏపీలో ప్రాజెక్టులు ముందుకు సాగాయని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టుల భూసేకరణకు కూడా కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు.

**చెడు విషయాలను చెవిలో చెప్పాలి**

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలను వంద శాతం పాటిస్తామని, మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల కోసమే తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మంచి విషయాలను మైక్‌లో చెప్పాలని, చెడు విషయాలను చెవిలో చెప్పాలని నేతలకు సూచించారు. తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్, వైఎస్సార్ హయాంలో ప్రారంభమైన పలు కార్యక్రమాలను ప్రస్తుతం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

**కేంద్రం సహకరించకపోయినా..**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఐకమత్యంతో పనిచేయడం వల్లే గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చా మని ఏఐసీసీ ఇన్‌చార్జి బీఎం సందీప్ కుమార్ తెలిపా రు. అదే పట్టుదలతో ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నిక ల్లోనూ విజయాలు సాధించామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అద్భుతమైన సంక్షేమ పథకాలను అందించడంతోపాటు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో కరవు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, రాష్ట్రంలో అలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని సందీప్ కుమార్ చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తగిన సహాయ సహకారాలు అందించడం లేదని విమర్శించారు. కేంద్రం సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తోందన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాం గ్రెస్ శ్రేణులంతా మరింత ఉత్సాహంతో, ఐకమ త్యంతో పనిచేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో మరిన్ని ఎక్కువ స్థానాలు సాధించి భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాల న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పనితీరు దేశం లోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోం దన్నారు.

**రాహుల్‌ను ప్రధానిగా చేయడమే లక్ష్యం**

సోనియా గాంధీ 'బిలాంగింగ్' పుస్తకానికి దేశవ్యాప్తంగా విశేష ప్రాధాన్యత లభించిందని సందీప్ తెలిపారు. సోనియా గాంధీ చేసిన త్యాగాలు, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల బలిదానాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా తిప్పికొట్టాలని నిర్దేశించారు. నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దేశంలో తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు మరింత శ్రమించాలని కోరారు...

# తాకట్టు బంగారానికి ధరల పతనం దెబ్బ

అంతర్జాతీయ పరిణామాలు, మార్కెట్ ఒడుదొడుకుల ప్రభావంతో బంగారం ధరలు ఒక్కసారిగా కుప్పకూ లడం ఆర్థిక రంగంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది ఆకాశాన్ని తాకిన పసిడి ధరలు అమాంతం దిగిరా వడంతో బంగారు రుణాలు ఇచ్చే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు తీవ్ర ఒత్తిడిలో పడ్డా యి అత్యవసర పరిస్థితుల్లో ఇంట్లోని బంగారు ఆభర ణాలను తాకట్టు పెట్టి అప్పులు తీసుకున్న మధ్య తరగతి, సామాన్య కుటుంబాలు ఇప్పుడు తమ బంగా రం ఎక్కడ వేలానికి వెళ్తుందోనన్న ఆందోళనలో చిక్కుకున్నాయి సాధారణంగా గోల్డ్ లోన్ సంస్థలు బంగారం మార్కెట్ విలువలో డెబ్భై ఐదు శాతం వరకు రుణంగా మంజూరు చేస్తాయి బంగారం ధర లు గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చిన కంపెనీలకు ఇప్పుడు అసలు సమస్య మొదలైంది మార్కెట్లో పసిడి ధర భారీగా పడిపో వడంతో తాకట్టులో ఉన్న బంగారం విలువ, ఖాతాదా రుడు చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీ మొత్తానికి సమానంగా లేదా అంతకంటే తక్కువగా మారుతోంది దీనివల్ల రుణ సంస్థలకు రికవరీ రిస్క్ పెరిగి నష్టాల భయం పట్టుకుంది ఈ నష్టాల నుంచి బయటపడే ందుకు గోల్డ్ లోన్ కంపెనీలు ఖాతాదారులకు మార్జిన్ కాల్ నోటీసులు జారీ చేస్తున్నాయి తగ్గిన బంగారం విలువకు సరిపడా అదనపు నగదు చెల్లించాలని, లేదంటే వడ్డీ బకాయిలు వెంటనే కట్టాలని ఒత్తిడి తెస్తు న్నాయి నిర్ణీత గడువులోగా ఖాతాదారులు స్పందిం చకపోతే తాకట్టు పెట్టిన ఆభరణాలను వేలం వేసేందు కు సంస్థలు సిద్ధమవుతున్నాయి ఒకవైపు ఆర్థిక ఇబ్బం దులతో సతమతమవుతున్న సామాన్యులకు ఈ నోటీ సులు పిడుగుపాటులా మారాయి మరోవైపు బంగారం ధరల పతనం వల్ల కొత్తగా రుణాలు తీసుకునేవారికి కూడా తక్కువ మొత్తమే చేతికి అందుతోంది గ్రాము బంగారానికి వచ్చే రుణ విలువ తగ్గిపోవడంతో చిన్న వ్యాపారులు, రైతులు, సామాన్య ప్రజల అత్యవసర ఆర్థిక అవసరాలకు ఆటంకం కలుగుతోంది దీనివల్ల గోల్డ్ లోన్ సంస్థల కొత్త వ్యాపార వృద్ధిపైనా, లాభాలపైనా ప్రతికూల ప్రభావం పడుతోంది బంగారం ధరల హెచ్చుతగ్గుల నేపథ్యంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు రుణం తీసుకున్న సంస్థల నుంచి వచ్చే మెసేజ్ లు, నోటీసులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వడ్డీ చెల్లిస్తూ అసలు భారాన్ని తగ్గించుకోవడం ద్వారా తమ విలువైన ఆభరణాలను వేలం బారి నుంచి కాపాడుకోవచ్చని స్పష్టం చేస్తున్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో విప్లవాత్మక మార్పు..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి నిర్మాణంలో వినూత్న ఆలోచనలను జోడిస్తున్నారు. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో ఇళ్లను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మోడల్ ఇంటిని నిర్మించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. కాల్జన్ ఫామ్‌వర్క్ టెక్నాలజీ సహాయంతో కేవలం 15 నుంచి 20 రోజుల్లోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ఈ మోడల్ ఇంటిని రూపొందించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. కాల్జన్ సంస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అదే రూ.5 లక్షలతోనే ఇంటిని నిర్మించి ఇస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఈ మోడల్ ఇంటిని పరిశీలించాలని కోరారు. ఈ టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలన చేయాలని సూచించారు. కాల్జన్, రాపిడ్ కాన్ అనే సంస్థలు సొంత టెక్నాలజీతో ఆధునిక పద్ధతిలో రంగారెడ్డిలోని షాబాద్‌లో మోడల్ ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఇల్లు అందించాలని ఆకాంక్షిస్తున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.

**15 నుంచి 20 ఏళ్లు గ్యారెంటీ**

ఆధునిక స్టీల్ ఇన్‌ప్లుయెన్స్ ఫామ్‌వర్క్ టెక్నాలజీని ఉపయోగించి, ఇందిరమ్మ ఇళ్ల నమూనాలో తమ సంస్థ ఇళ్లను నిర్మిస్తుందని కాల్జన్ యజమాని కార్తీక్ తెలిపారు. ఒక్కో ఇంటిని రూ.5 లక్షల వ్యయంతో 15 నుంచి 20 రోజుల్లో పూర్తి చేసి అందిస్తామన్నారు. నిర్మాణంలో ప్రత్యేక ఉత్పత్తులతోపాటు మోనోలిథిక్ కాంక్రీట్ విధానాన్ని ఉపయోగిస్తున్నట్లు వివరించారు...

## బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఇబ్బందికర పరిస్థితి కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు..!

జిల్లాలలో స్వయంగా వెళ్లి పార్టీ కార్యక్రమాలు నిర్వహించే పరిస్థితిని పార్టీ ఆయనకు కల్పించడం లేదని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తాను రాజకీయంగా వెనకబడిపోతున్నాననే భావనతోనే హరీష్ రావు ప్రతిరోజూ తెలంగాణ భవన్‌లోనో లేక నగరంలోనో ఒక ప్రెస్ మీట్ పెడుతున్నారని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి మాట్లాడే పరిస్థితి లేకపోవడంతో రాజకీయంగా తన ఉనికిని చాటుకునేందుకే ఆయన రోజుకొక ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నారని కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు...

## చైనా సరిహద్దు గ్రామాల్లో మారిన రూపురేఖలు: జనాభా పెరుగుతోందన్న అమిత్ షా..

గతంలో ఉపాధి అవకాశాలు, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆయా గ్రామాలను విడిచి వలస వెళ్లిన ప్రజలందరూ ఇప్పుడు తిరిగి సొంత ఊర్లకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నలభై గ్రామాల్లో వలసలు పూర్తిగా ఆగిపోవడమే కాకుండా జనాభా కూడా పెరిగిందని అమిత్ షా వివరించారు. ఆయా గ్రామాల్లో విద్యుత్, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాలు, ఉపాధి అవకాశాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని చెప్పారు. కొండ శిఖరాలపై ఉన్న గ్రామాలకు సైతం తాగునీటిని అందించడంతో పాటు సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా సరిహద్దుల్లో పనిచేసే ఐటీబీపీ మరియు సైనిక దళాలకు అవసరమైన నిత్యావసర వస్తువులను తేజ్‌పూర్ లేదా గౌహతి వంటి దూర ప్రాంతాల నుండి కాకుండా స్థానిక గ్రామాల సహకార సంఘాల నుండే కొనుగోలు చేయాలని కేంద్ర హోంశాఖ కఠిన నిర్ణయం తీసుకుందని అమిత్ షా స్పష్టం చేశారు..

## కరెంట్ బిల్లుల గందరగోళానికి చెక్.. స్మార్ట్' బాటలో విద్యుత్ శాఖ..!

ప్రతిరోజూ ఇంట్లో లైట్లు, ఫ్యాన్లు, వాషింగ్ మెషిన్, హీటర్, బోరు మోటారు ఇలా ఏది నడవాలన్నా కరెంట్ తప్పనిసరి. అయితే, మనం రోజుకు ఎంత విద్యుత్ వాడుతున్నామనే లెక్క సాధారణంగా ఎవరికీ తెలియదు. ఒక నెలలో బిల్లు ఎక్కువగా రావడం, మరో నెలలో తక్కువగా రావడంతో వినియోగదారుల్లో ఎన్నో అనుమానాలు తలెత్తుతుంటాయి. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) 'స్మార్ట్ గ్రిడ్' ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది.

**రూ. 41.82 కోట్లతో పైలట్ ప్రాజెక్ట్:**

వినియోగదారులకు పారదర్శకమైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ గ్రిడ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ. 41.82 కోట్లు మంజూరు చేసింది. ఈసీఐఎల్ (జుజఖా) సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఎస్పీడీసీఎల్ పనులు చేపట్టి, 2019 నుంచి హైదరాబాద్‌లోని జీడిమెట్ల పరిధిలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. ప్రస్తుతం ఇక్కడ 8,331 స్మార్ట్ మీటర్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి.

**ఆటోమేటిక్ రీడింగ్.. నేరుగా ఫోన్‌కే బిల్లు:**

సాధారణ మీటర్ల మాదిరిగా సిబ్బంది ఇంటికి వచ్చి రీడింగ్ తీయాల్సిన అవసరం స్మార్ట్ మీటర్లలో ఉండదు. విద్యుత్ వినియోగ వివరాలు ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్ సర్వర్‌కు చేరుతాయి. దీనివల్ల మాన్యువల్ రీడింగ్‌లో జరిగే పొరపాట్లు, అంచనా బిల్లుల సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి. ప్రతి నెలా మొదటి వారంలోనే 8,300కు పైగా సర్వీసులకు ఒకేసారి ఎస్ఎంఎస్ (గ్రామీ), ఈ-మెయిల్ ద్వారా బిల్లు వివరాలు అందుతాయి. ఈ బిల్లులు ఏడాది పాటు ఆన్‌లైన్‌లో పీడీఎఫ్ రూపంలో అందుబాటులో ఉంటాయి.

**ప్రత్యేక యాప్.. వినియోగదారుల హర్షం**

వినియోగదారుల సౌకర్యార్థం అధికారులు ప్రత్యేక మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా రోజువారీగా ఎన్ని యూనిట్ల కరెంట్ ఖర్చవుతుందో ఎప్పటికప్పుడు చూసుకోవచ్చు. పాత విధానంలో బిల్లు కట్టడానికి ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లింగ్‌లో పారదర్శకత పెరిగిందని జీడిమెట్ల వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు మంచి స్పందన రావడంతో త్వరలో దీనిని ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**బాక్స్ ఐటమ్ సాధారణ మీటర్ స్మార్ట్ మీటర్ తేడా ఏంటి?**

రీడింగ్: సాధారణ మీటర్‌లో సిబ్బంది ఇంటికి వచ్చి రీడింగ్ తీయాలి. స్మార్ట్ మీటర్‌లో రీడింగ్ ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. సమాచారం: సాధారణ మీటర్‌లో నెల ముగిసే వరకు ఎన్ని యూనిట్లు కాలుతున్నాయో తెలియదు. స్మార్ట్ మీటర్‌లో యాప్ ద్వారా ప్రతిరోజూ వినియోగాన్ని తెలుసుకోవచ్చు. బిల్లింగ్ సాధారణ మీటర్‌లో అంచనా బిల్లుల సమస్య ఉంటుంది. స్మార్ట్ మీటర్‌లో కచ్చితమైన బిల్లు నేరుగా ఫోన్‌కు మెసేజ్ రూపంలో వస్తుంది.

## కరువు కోరల్లో పల్లెసీమలు..

ఎటుచూసినా భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడగా, బీళ్లుగా మారిన పొలాలతో పల్లె జీవన చిత్రం కళతప్పి కనిపిస్తోంది. ప్రాజెక్టులు, చెరువుల్లో నీటి నిల్వలు క్రమేణా పూర్తిగా ఇంకిపోవడంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలపై నీటి ఎద్దడి తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటాయని ముందే అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం, గత నెల 27న రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 365 మండలాల్లో కరువు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించింది. క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తూ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కోరింది. అయితే, కేంద్రం నుంచి క్షేత్రస్థాయి పరిశీలన ఏదీ చేపట్టకపోవడంతో ఇప్పటివరకు ఎలాంటి సాయం ప్రకటన వెలువడలేదు. తాజాగా కరువు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంతర్ మంత్రిత్వ కేంద్ర బృందాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి నేతృత్వంలో కేంద్ర వ్యవసాయం, జలశక్తి, విద్యుత్, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులను ఈ బృందంలో నియమించింది. డిసెంబర్ మొదటి వారంలో ఈ కేంద్ర బృందాలు రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి కరువు పరిస్థితులను నిర్ధారించే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

## పైల్వాన్‌పురంలో ఘనంగా శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ మహోత్సవం

**– విగ్రహ ప్రతిష్ఠాపన, గజస్తంభ నిర్మాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 22.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్‌పురం గ్రామంలో పల్లె వంపు గూడెం వద్ద శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన, గజస్తంభ నిర్మాణ మహోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ బొక్క పద్మారెడ్డి, వైస్ చైర్మన్ గూడూరు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, అన్నదాత బొక్క ఝాన్సీ, చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆలయ నిర్మాణ దాతలు, గ్రామ పెద్దలు, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను, గ్రామ పెద్దలను, ముఖ్య అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలి

**– డిసెంబర్ 29 హైదరాబాదులో జరిగే ప్రజాగర్జనను జయప్రదం**

**చేయండి – మాస్ లైన్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టాలని సిపిఐ ఎంఎల్ మాసు లైన్ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్ కె లాల్మీయా అన్నారు. ఆదివారం వైరా విక్రమ్ భవన్లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎస్ కె. లాల్ మియా మాట్లాడుతూ బిజెపిని ఏకపక్షంగా గెలిపించుకోవడానికి మోడీ.అమిత్ షా ప్రణాళికలో భాగంగా జ్ఞానేశ్ కుమార్ అక్రమ వోట్ చోరీ చేశారని తెలిపారు. ప్రజా తీర్పు ఫలితాలను కూడా కొన్ని రాష్ట్రాల్లో బిజెపి చోరీ చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నల్లధనం బయటికి రప్పిస్తామని ప్రజల ఎకౌంట్లో ఒక్కొక్కరికి 15 లక్షల చొప్పున జమ చేస్తామని మోడీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. నోట్ల రద్దు పేరుతో ప్రజల దగ్గర డబ్బులు కొల్లగొట్టారని అన్నారు. నల్లధనం తేలేదు పంచలేదు అలానే జీఎస్టీ పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను ఇబ్బడి ముబ్బడిగా పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ చోరీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 29న చలో హైదరాబాదును సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జరిగే ప్రజా గర్జన భారీ ర్యాలీని బహిరంగ సభలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా మండల కార్యదర్శి వెలదండి బాబు, తాళ్ల శ్రీనివాసరావు, ఎస్ కే జానీ, బండారి భద్రయ్య, కుదురుపాక దరగయ్య, కొత్తపల్లి జోజి, కాంపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మిగూడెంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టో పై విస్తృత ప్రచారం

**– ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న సోడెం వెంకట్**

**– భూలక్ష్మి పథకం, పంచజన్య పథకాలపై అవగాహన**

**తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 22 అశ్వారావుపేట:**



తెలంగాణ రక్షణసేన రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలంలోని జమ్మిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోడెం వెంకట్ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోలో పొందుపరిచిన భూలక్ష్మి పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే మేనిఫెస్టోలోని పంచజన్య పథకాల లక్ష్యాలు, వాటి ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, ఆయా పథకాల ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థుల అభిప్రాయాలను, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వాటికి మేనిఫెస్టోలో కల్పించిన ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా సోడెం వెంకట్ మాట్లాడుతూ, మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా విస్తృతంగా పర్యటిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

## చంద్రదన గ్రామంలో ఈ రోజు పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం జరిగింది

**కల్వకుర్తి నవంబర్ 22 తెలంగాణ పత్రిక**



తలకొండపల్లి మండలం చంద్రదన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ సుధాకర్ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ నాయకులు పెద్దలు పాల్గొని 5 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సొల్లు రంగమ్మ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్తు అని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు మరియు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు యాదవ సంఘం అధ్యక్షుడు మారమోని శీను యాదవ్ కటికల మల్లేష్ ఆవుల బాల కిష్టయ్య బక్కి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

**– పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి .**



**రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 22 తెలంగాణ పత్రిక.**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మనికొండ నెక్నాంపూర్ డివిజన్ పరిధిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మనికొండ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మనికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మనికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నెక్నాంపూర్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రభావతి నాయకులు గంగాధర్ గారు, సంతోష్ , శివగంగ మరియు పల్స్ పోలియో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## పారదర్శక తప్పులు లేని ఓటరు జాబిత రూపకల్పన

**– సర్ –2026 ప్రత్యేక సమగ్ర సవరణకు వేగవంతమైన చర్యలు**

**– 40,683 నో మ్యాపింగ్ 1,52,279 అనామలీ నమోదుల పరిశీలనకు ప్రత్యేక ప్రాధాన్యం**

**జగిత్యాల, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):**






ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితనే పునాదని అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం నిబంధనల ప్రకారం గుర్తించి పారదర్శకమైన విశ్వసనీయమైన ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ –2026) కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో పని చేస్తూ నోటీసుల పంపిణీ ఓటర్ల వివరాల ధ్రువీకరణ అభ్యంతరాలు దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించింది. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడటం వివరాల్లో వ్యత్యాసాలున్న వారి నుంచి తగిన ఆధారాలు సేకరించడం ప్రతి ఓటరుకు తన అర్హతను నిరూపించుకునే అవకాశం కల్పించడం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ నిరంతరం సమీక్షలు నిర్వహించడంతో పాటు క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. నివాసం మార్చుకోని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు అనెక్సర్ 'బి'ను రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్న ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు అనెక్సర్ (సి)ను సమర్పించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి నోటీసులు, పత్రాల సేకరణ: సర్ ప్రక్రియలో భాగంగా బిఎల్ఓ లు ఓటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి నివాసాల వద్దే సేకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. వృద్ధులు దివ్యాంగులు నిరాశ్రయులు రోజువారీ కూలీలు కార్మికులకు ప్రత్యేక సహకారం అందించాలని అవసరమైన ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం వరుస సమీక్షలు మార్గదర్శకాల అమలు సర్ –2026 అమలుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సెప్టెంబర్ 7, సెప్టెంబర్ 21, అక్టోబర్ 1, అక్టోబర్ 17 తేదీల్లో జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి పురోగతిని సమీక్షించారు. నోటీసుల జనరేషన్ పంపిణీ నో మ్యాపింగ్ అనామలీ నమోదుల విచారణ, ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తుల పరిష్కారంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫారం–6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం–7 ద్వారా అభ్యంతరాలు లేదా తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు ఫారం–8 ద్వారా ఓటరు వివరాల సవరణలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని తెలిపారు. కొత్తగా ఓటు హక్కు పొందేందుకు అర్హులైన యువత ఫారం –6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు అవసరమైన వారు ఫారం–8 ద్వారా సవరణలు కోరవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలోని నమోదులపై అభ్యంతరాలు ఉన్నవారు ఫారం–7 ద్వారా తెలియజేయవచ్చని అన్నారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు 15 మండలాల పరిధిలో ఈఆర్ఓలు ఏఈఆర్ఓలు తహసీల్దార్లు బిఎల్ఓలు సూపర్‌వైజర్లు సమన్వయంతో పని చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## సిక్కులు దేశభక్తులు వారి త్యాగాలు అసమాన్యం

**– కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ జిల్లా నవంబర్ 22 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**



కరీంనగర్ లోని గురుద్వార్ లో 11 కెవి సోలార్ ప్యానల్ ను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తన ఎంపీ నిధుల నుండి గురుద్వార్ లో పెట్టించడం జరిగింది గురుద్వారాకు కరెంట్ బిల్లు కట్టడానికి ప్రతి నెల ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడడం వలన ఈరోజు సోలార్ ప్యానల్ పెట్టడం జరిగింది సిక్కులు నిజమైన దేశభక్తులని దేశ సరిహద్దుల్లో ప్రాణాలర్పిస్తున్న వారి త్యాగాలు అసమాన్యమని కేంద్రమంత్రి కొనియాడారు దేశానికి రక్షణగా మిల్ట్రీ కి పంజాబ్ రాష్ట్రం నుండి ఎక్కువమంది దేశ రక్షణ కొరకు పాటుపడడం జరుగుతుంది పంజాబ్ రాష్ట్రంలో ఒక కుటుంబంలో ఇద్దరు కొడుకులు ఉన్నట్టయితే ఒక కొడుకు కుటుంబ రక్షణ కొరకు ఇంకో కొడుకు దేశ రక్షణ కొరకు వెళ్లడం జరుగుతుంది అది సిక్కులు మన దేశానికి ఆ విధంగా దేశ రక్షణ పాటుపడడం జరుగుతుంది పంజాబ్ యువతను డ్రగ్స్ బానిసలుగా చేస్తున్న పాకు కుట్రలకు కు బుద్ధి చెప్పి వారి చేష్టలను తిప్పి కొట్టాలని కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు నషా ముక్తి భారత్కు అందరూ మద్దతు ఇచ్చి ఆ కుట్రలను తిప్పి కొట్టాలని తను సూచించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అలాగే డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మరియు స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## డయాబెటిక్ రెటినోపతి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):**




హైదరాబాద్‌లోని నియోరెటీనా ఐ కేర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయాబెటిక్ రెటినోపతి అవేర్‌నెస్ వాక్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధుమేహం కారణంగా కంటి చూపు పై కలిగే ప్రభావాలు డయాబెటిక్ రెటినోపతి సమస్యను ముందస్తుగా గుర్తించడం క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం సకాలంలో వైద్య చికిత్స ప్రాధాన్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. మధుమేహ బాధితులు కంటి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కంటి చూపును కాపాడుకోవడానికి నిరంతర వైద్య పరీక్షలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 22



నవంబర్ 23 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యల కు సంబంధించిన అంశాల పై లిఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పిం చాలని సూచించారు. ఉదయం 10.30 గంటల కు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించ బడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## హలో నేతన్న.. చలో హైదరాబాద్! పెన్షన్లు, బీమా సమస్యల పరిష్కారం కోసం సోమవారం భారీగా తరలిరావాలని పిలుపు

పాపన్నపేట, నవంబర్ 22:(తెలంగాణ పత్రిక)




మెదక్ జిల్లాలోని చేనేత కార్మికుల పెన్షన్లు, బీమా తదితర సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషించ డానికి సోమవారం హైదరాబాద్ లో నిర్వహించనున్న సమావేశానికి జిల్లాలోని నేతన్నలందరూ తరలిరావాలని పాపన్న పేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లందేశి ఈ శ్రీనివాస్ నేత పిలుపునిచ్చారు. ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 10:30 నిమిషాల కు హైదరాబాద్‌లోని నాంపల్లి చేనేత భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ హాజరుకానున్నారని వెల్లడించారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పెన్షన్లు, భీమ తదితర సమస్యలపై సంబంధిత ఉన్నత అధికారులను కలిసి చర్చించనున్నట్లు శ్రీనివాస్ నేత తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ సమీపంలోని జలదృశ్యం వద్ద ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం నాంపల్లి చేనేత భవన్ కు బయలుదేరనున్నట్లు చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లాలోని నేతన్నలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని వల్లందేశి శ్రీనివాస్ కోరారు.

## 18 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సహకరిస్తున్న కేకే కి ధన్యవాదములు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి మంజూరి అయిన 18 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 81 మంది లబ్దిదారులకు శాధిఖానా ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ హమీద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు ,సింగిల్ విండో చైర్మన్ వేషాల వెంకటి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరికీ సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతున్నట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తూ కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు కొత్తగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం చరిత్రలో నిలిచిపోతున్నదని ప్రభుత్వమే బీమా ప్రీమియశీ చెల్లించి 5 లక్ష ల కవరేజి కల్పిస్తున్నదన్నారు , కేవలం ఈ పథకం లో చేరాలంటే తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డులు ఉంటే సరపోతాయన్నారు,ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం రక్షణ కవచం లా ఉంటున్నదన్నారు, ఈ మద్యలనే వితంతు, ఒంటరి, దివ్యాంగ, నేత, గీతన్నలకు కొత్తగా 4.5లక్షల మందికి పెన్షన్స్ మంజూరు అయినాయని అతిత్వరలో వృద్ధుల , బీడీ కార్మిక పెన్షన్స్ కూడా మంజూరి అవుతాయన్నారు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తూ, వడ్డీ లేని 10 లక్షల వరకు రుణాలు ఇస్తూ వ్యాపారంలో ప్రోత్సాహిస్తూ కోటి మంది మహిళలకు కోటేశ్వర్లను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం గా పనిచేస్తున్నారని వారు అన్నారు, భూముల సమస్యల పరిస్కారానికి అదునాతన సాంకేతిక యంత్రాలతో భూ రీసర్వే చేస్తున్నారని ఇంత మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి నీ ఆధరించి మద్దతు ఇవ్వాలని హమీద్, పర్శ హన్మాండ్లు, వెంకటిలు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హమీద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు పీఏసీఎస్ చైర్మన్ వేషాల వెంకటి ఏఎంసీవైస్ చైర్మన్ మేడ భాస్కర్ సర్పంచు చేకూరి మహేష్, నాయకులు గాడిచర్ల శ్రీనివాస్, గంగి స్వామి, ఎలుక రాజు, భాస్కర్ నాయక్, అజిమ్, ఆనందం, నుశ్రత్, నర్సింలు, మల్లయ్య, రవి, సంతోష్, బాలయ్య, రాజు అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## డా. బి.ఆర్. అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయాలను అందరు ఆచరించాలి

జగిత్యాల, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):



భారత రాజ్యాంగ నిర్మాత డా: బి.ఆర్. అంబేద్కర్ ఏ ఒక్క కులానికో వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదని దేశంలోని అన్ని కులాలు మతాలు వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడని జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు అన్నారు. ప్రతి ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వారాంతపు నివాళి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిక్కీ కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతు ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తూ ఆయన ఆశయాలు రాజ్యాంగ విలువలు సమానత్వం సామాజిక న్యాయంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడనే అపోహల ను తొలగించి ఆయన అందరివాడనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిథి గోపోజు రమేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసమే కాకుండా మహిళల హక్కులు సమానత్వం సామాజిక న్యాయం కోసం కూడా పోరాడిన గొప్ప రాజనీ తిజ్ఞుడని కొనియాడారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు అవకాశాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్ పొన్నగంటి రాజయ్య గుడిసెల అశోక్ రాజు బత్తుల ప్రదీప్ సుద్దాల జగదీష్ ప్రవీణ్ కుమార్ డాడి నల్ల సురేష్ రుద్ర మనోహర్ సంకె మహేష్ కాయితి శ్రీనివాస్ బొల్లం ప్రభాకర్ దాసరి ప్రవీణ్ సుంకరపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నేత గీత కార్మికులకు పెన్షన్లు అందించాలి - బిజెపి

జగిత్యాల, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని స్థానిక కమల నిలయంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చెబుతున్న అభివృద్ధి సంక్షేమం మాటలు క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని ఆయన చేస్తున్న కపట నాటకాన్ని ప్రజలు గమనిస్తున్నారని భోగ శ్రావణి విమర్శించారు. జిల్లాలో సుమారు 2,500 నుంచి 3,000 మంది నేత కార్మికులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 19 మందికి మాత్రమే చేనేత పెన్షన్లు మంజూరు చేయించడం ఏ విధమైన సంక్షేమమని ఆమె ప్రశ్నించారు. ఒక్కో నేత కార్మికుడు ఎంతో కష్టపడితే కానీ కుటుంబానికి పూట గడవని పరిస్థితి ఉందని అలాంటి పేద కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కల్లు గీత కార్మికులకు కూడా పెన్షన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఏవైనా తప్పులు దొర్లితే వాటిని సరిచేసుకునేందుకు సెప్టెంబర్ 16వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారని ఈ కారణంగా అనేక మంది అర్హులకు పెన్షన్లు మంజూరు కాలేదని తెలిపారు. దరఖాస్తు ల్లో తప్పులు సరిచేసుకునే అవకాశం కల్పించి అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేయించకపోతే నిరాహార దీక్షకు దిగుతానని శ్రావణి హెచ్చరించారు. పేదలు కార్మికులు వృద్ధుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్ 49వ వార్డ్ కౌన్సిలర్ సిరిపురం శ్రీలత జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు దూరిశెట్టి మమత, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ సిరిపురం శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి పాత రమేష్ ఆముద రాజు కర్నే రాజేందర్ ఇట్యాల రాము కుర్మ రమేష్ నక్క జీవన్ కొక్కుల ప్రభాకర్ బోగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను దర్శించి తరించిన భక్తజనం

**- తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**- వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

పాపన్నపేట, నవంబర్ 22:(తెలంగాణ పత్రిక)





వనంలో ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతా వరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లం గా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజ లు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

## పేద ఆడబిడ్డకు పుస్తె మట్టలు అందజేసిన పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో పాల్వంచ మండల్ భవానీపేట్ గ్రామానికి చెందిన మాండపురం నరసయ్య - కీర్తిశేషులు బాలరాజు కూతురు ( పావని దేవరాణి ) పెళ్లి సందర్భంగా, పెళ్లికూతురి తండ్రి బాల్ రాజ్ చనిపోగా కుటుంబ సభ్యులు ఇంట్లో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా, వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టెలను స్వయంగా పెళ్లికూతురు ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, డిసిసి జనరల్ సెక్రెటరీ జూలూరు సుధాకర్, డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, ఉపసర్పంచ్ రమేష్,ఫరీద్ పెట్ సర్పంచ్ నరసింహ రెడ్డి,సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు మెహర్ బాబా గౌడ్, మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జమీల్,చాట్ల వంశీ, సేవాద యూత్ అధ్యక్షులు నర్సిల్ల మహేష్, బండారి శ్రీకాంత్, ఆబిద్, మున్ను, సయ్యద్ అహ్మద్, పండు శ్రీకాంత్, రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కౌన్సిలర్ పులిపాటి ని పరామర్శించిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

(తెలంగాణ పత్రిక)22/11/26 జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి



గద్వాల పట్టణ 21వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ను ఆదివారం స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ పరామర్శించారు. పులిపాటి వెంకటేష్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని గత కొద్ది రోజులుగా తన నివాసంలో కోలుకుంటున్నాడు. నివాసానికి వెళ్లి పులిపాటిని పరామర్శించిన అనంతరం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని ఆయన పులిపాటికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు గోపాల్, చిత్తారి కిరణ్, టి న ర్ జగదీష్, నరసింహ, కమ్మరి రాము, మోహన్, నాయకులు, కురువ భాస్కర్, రామకృష్ణ ముదిరాజ్, బిసి శ్రీనివాసులు, దడవాయి నరసింహులు, వీరేష్, మోహన్ గౌడ్, గట్టన్నా, అంజి తదితరులు ఉన్నారు.

## ఈపీఎఫ్, ఈపీఎస్,95 పెన్షన్ పెంపు కోసం ప్రత్యేక అదనపు పెన్షన్ ఆర్థిక నిధి చట్టం ద్వారానే సాధ్యం

**– రాపల్లి శ్రీనివాస్ మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు**

**కామారెడ్డి, నవంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



దేశవ్యాప్తంగా ఈపీఎఫ్, ఈపీఎఫ్-95 లక్షలాది పెన్షనర్స్‌కు పెన్షన్ పెంపు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతి ఏటా వచ్చే జీఎస్టీ ఆదాయం, బడ్జెట్ మొత్తంలో నుంచి ఏటా 1% శాతం మొత్తాన్ని ఈపీఎఫ్ఓ, ఈపీఎస్-95 పెన్షనర్స్ కు అదనపు పెన్షన్ పెంపు కోసం ప్రత్యేక అదనపు పెన్షన్ ఆర్థిక నిధి చట్టం ఏర్పాటు ద్వారానే పెన్షన్ పెంపు సాధ్యమవుతుందని మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 19న గిర్ గుజరాత్ లో ఈపీఎఫ్, సిబిటి సమావేశంలో పెన్షన్ పెంపు విషయమై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంపై మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎం జె పి పార్టీ కార్యాలయంలో ఆయన శనివారం మాట్లాడుతూ ఈపీఎఫ్ఓ, ఈపీఎస్-95 అందరికీ పెన్షన్ దారులు అందరికీ బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 6000 రూపాయల పెన్షన్ పెంపు కోసం రిటైర్డ్ నెలసరి, పెన్షన్ దారులకు 9000 రూపాయలు పెంపు కోసం ప్రత్యేక అదనపు పెన్షన్ ఆర్థిక నీది చట్టాన్ని పార్లమెంట్లో చట్టాన్ని చెయ్యాలని కోరుతూ తేదీ 16 నవంబర్ 2026 నుండి 21 డిసెంబర్ 2026 వరకు కోటి ఉత్తరాల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని రాపెలి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**కల్వకుర్తి నవంబర్ 22 తెలంగాణ పత్రిక**



భవిష్యత్తు మనందరి బాధ్యత! పోలియో చుక్కలు వేయించండి – పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం!

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యత. రెండు పోలియో చుక్కలు జీవితాంతం ఆరోగ్య రక్షణకు తొలి అడుగు. పోలియో రహిత సమాజ నిర్మాణమే మన లక్ష్యం. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలి.. ఆరోగ్యవంతమైన భారతదేశం ఆవిర్భవించాలి..! ఈ సందర్భంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు వానరాశి వెంకటేష్ జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ముజీబ్ వార్డు మెంబర్ వట్టెల శేఖర్ యాదవ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్యం మన బాధ్యత.. దేశ

## కార్మిక హక్కుల పరిరక్షణ కోసం డిసెంబర్ 1 నుంచి చలో ఢిల్లీ

**– కనీస వేతనం రూ.42 వేలు, పెన్షన్ రూ.21 వేలు అమలు చేయాలి**

**– పార్లమెంట్ ముట్టడికి లక్షలాది మంది కార్మికుల సమీకరణ – సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు**

**తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 22:**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులను సమీకరించి ఈ పోరాటాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆదివారం దమ్మపేటలో చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురహరి రఘు మాట్లాడుతూ.. కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కాలరాస్తోందని విమర్శించారు. పని గంటల తగ్గింపు, కనీస వేతనాల అమలు కోసం కార్మికులు సాగించిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే విధానాలను కేంద్రం అనుసరిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ పాలనలో కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడు తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులకు జీవన ప్రమాణాలకు అనుగుణంగా కనీస వేతనంగా రూ.42వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు నెలకు రూ.21 వేల కనీస పెన్షన్ అందించాలని కోరారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వీబీ-జీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేసి గతంలో అమలులో ఉన్న విధానంలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు, రైతుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ నాయకులు బాబురావు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం.. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

**– చేవెళ్లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**– షాబాద్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)**





చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన కౌకుంట్ల గ్రామంలో, చేవెళ్ల పట్టణ బస్టాండ్ వద్ద ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమం నుంచి మిగిలిపోకూడదని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు షాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కౌసర్, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, సర్పంచులు గుండాల అశోక్, రాజేందర్ రెడ్డి,స్వరూప, మహేందర్ గౌడ్, పోచయ్య, మంగమ్మ , ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముప్పారంలో పల్స్ పోలియో కార్యక్రమం

**– 170 మంది చిన్నారులకు పోలియో చుక్కల మందు పంపిణీ**

**ధర్మసాగర్, నవంబర్ 22 ( తెలంగాణ పత్రిక):**



మండలంలోని ముప్పారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో ప్రత్యేక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 170 మంది చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు.గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక ఉదయం పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో మహమ్మారి నుంచి వారిని రక్షించవచ్చని, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఆకారపు సురేష్, వార్డు సభ్యులు శ్వేత సాగర్, సునీత బాలస్వామి, గయ్ కుమారస్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడును కలిసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గడ్డం ఇందుప్రియ



**కామారెడ్డి ,నవంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా మాజీ కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ గారు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకత్వం తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మహిళా కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, మహిళల సమస్యల పరిష్కారం, మహిళా సాధికారత, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని గడ్డం ఇందుప్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి పిడుగు మమత, నిత్య, గీత, ప్రవళిక, వనిషా , మమత, జ్యోతి పాల్గొన్నారు.

## రాష్ట్ర పిసిసి ఇంచార్జ్ బియ్యం సందీప్‌ను కలిసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

రాష్ట్ర రాజధానిలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నూతన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బియ్యం సందీప్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, మంత్రులు పాల్గొన్నారు.

## బిజెపి సోషల్ మీడియా ఇంచార్జ్ భరత్ రెడ్డి వివాహ వేడుకకు హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి



**కామారెడ్డి నవంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మార్కల్‌లోని అశోక గార్డెన్‌లో జరిగిన బీజేపీ సోషల్ మీడియా ఇన్‌చార్జి భరత్ రెడ్డి వివాహ వేడుకకు బాణాల లక్ష్మారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు హాజర య్యారు. ఈ వేడుకలో సదాశివనగర్ మాజీ మండల అధ్యక్షులు నరసింహా రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు విఠల్, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం తోనే పేదలకు ఇళ్లు

**-లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అంద చేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమాల్ గౌడ్, సర్పంచ్ ఐరన్ నరసయ్య**

**కామారెడ్డి, నవంబర్22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



ఇందిరమ్మ ప్రభుత్వంతోనే నిరుపేదలకు పూర్తి సబ్సిడీతో ఇళ్లు మంజూరుతో లబ్ధి చేకూరుతుందని కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య అన్నారు. దోమకొండలో ఆదివారం అచ్చె రవి-కృష్ణవేణి, కర్రె రజని-శ్యామ్, వడ్ల రాజమణి – శ్రీనివాస్ లకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సహకారంతో దోమకొండలో ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియ జేశారు.అనంతరం మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిర్మల్ గౌడ్ లబ్ధిదారులకు బట్టలు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీ ఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీతారాం మధు, మాజీ సర్పంచ్ నల్లపు శ్రీనివాస్, చేనేత సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధ రాములు, షమ్మీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం



## పదవి విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్. రమణ




జగిత్యాల, నవంబరు 22 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని ఆత్మరామ్ ఫంక్షన్ హాల్ జరిగిన ఎలిగేటి రాజేంద్రప్రసాద్ – రూపవతి ఉద్యోగ విరమణ అభినందన సభలో ఎమ్మెల్సీ ఎల్.రమణ పాల్గొన్నారు. రాజేంద్రప్రసాద్ రూపవతి దంపతులు సమాజ హితం కోసం పాటుపడ్డారని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత తో పనిచేస్తూనే సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించి ఆయా రంగాల వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత రాజేంద్రప్రసాద్ గారిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ కోరుకంటి రాము మాజీ జడ్పీటీసీ కొలముల రమణ సాగి సత్యం రావు నాయకులు వొళ్లాలా గంగాధర్ ఏలేటి సురేందర్ రెడ్డి పుప్పాల అశోక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ పల్లి సర్పంచ్ ను పరామర్శించిన రమేష్ గౌడ్



కామారెడ్డి, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంబీఆర్ పల్లి సర్పంచ్ నాగరాజు సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసిన వెంటనే ఆదివారం పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ వారి నివాసానికి విచ్చేసి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఏ అవసరం వచ్చినాఅన్ని విధాలుగా అన్నాగా మీ కుటుంబానికి అండగా ఉంటాను, ఎలాంటి బెంగ పెట్టుకోవద్దుఅని కుటుంబానికి మనోధైర్యం, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జూబ్లీ నగర్ వార్డు సభ్యులు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 22

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం జూబ్లీ నగర్ గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వార్డు సభ్యులు శ్రీమతి లింగంపల్లి వసంత లింగారావు, జంగిడి రమేష్‌లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు సముచిత గుర్తింపు, గౌరవం ఉంటుందని,పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీలో చేరిన వార్డు సభ్యులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రూపురెడ్డిపల్లి గ్రామంలో మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు నిరంతరం పోరాడేది టిడబ్ల్యూజేఎఫ్

– రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కామారెడ్డి జిల్లా ప్రతినిధులు

కామారెడ్డి , నవంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాకురి మోహన్ అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కామారెడ్డి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. సంఘం యాక్టివ్ ప్రెసిడెంట్ పిల్లి రామచందర్, రాష్ట్ర కార్యదర్శి బసవపున్నయ్య తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ




సమావేశంలో డాకురి మోహన్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపు, వృత్తిపరమైన భద్రతతో పాటు వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం సంఘం రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటే వారి పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యతే హక్కుల సాధనకు ప్రధాన బలమని, ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వచ్చే జనవరి 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు, సంఘం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. మహాసభలను ఘనంగా నిర్వహించి జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై బలమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా నుంచి డాకురి మోహన్‌తో పాటు సాయిబాబా పాల్గొన్నారు.

# చీపునుంతల గ్రామ పంచాయతీలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

కల్వకుర్తి నవంబర్ 22 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలంచీపునుంతల గ్రామ పంచాయతీ పరిధిలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని పిలుపునివ్వడం జరిగింది. అదే విధంగా వార్డ్ మెంబర్ వంకూరి శ్రీరామ్, మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి. వేయించి పిల్లల బంగారు భవిష్యత్తుకు నాంది పలకలని మన పిల్లల ఆరోగ్యం – మన బాధ్యత. పోలియో రహిత సమాజం -- మనందరి లక్ష్యం!అనీ అన్నారు,ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గుమ్మడి శారద,ఆశవర్కర్ పుష్ప అంగన్వాడీ టీచర్



అంజమ్మ, ప్రవీణ్,గ్రామ పెద్దలు నాయకులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి, పెండింగ్ సమస్యల పై మంత్రి తుమ్మలతో ఎమ్మెల్యే రాగమయి చర్చలు

– గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

– నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చ

– కల్లూరుగూడెంలో పామాయిల్ కర్మాగారం నిర్మాణంపై ప్రస్తావన

– సీతారామ ప్రాజెక్టు నీటితో సాగైన పంటల వివరాలపై సమీక్ష

– పెండింగ్ సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

తెలంగాణ పత్రిక దమ్మపేట, నవంబర్ 22

దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ఉదయం మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజక వర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ అంశాల పై ఇరువురు చర్చించారు. వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో నిర్మిస్తున్న పామాయిల్ కర్మాగారం పనుల పురోగతిపై ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా అందిన సాగునీటితో సత్తుపల్లి డివిజన్ పరిధిలో సాగైన పంటల వివరాలు, రైతులకు సంబంధించిన సమస్యలు, వ్యవసాయ రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరు, వాటి పురోగతిని కూడా ఇరువురు సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు పూర్తి స్థాయిలో అందేలా కృషి చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు, అశ్వారావు పేట నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు, తుమ్మల అభిమానులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

– మద్యం తాగి వాహనం నడిపితే ప్రమాదాలకు ఆహ్వానించినట్టే

– డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, డ్రగ్స్, పేకాటపై షాబాద్ సీఐ లక్ష్మీరెడ్డి హెచ్చరిక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 22, ( తెలంగాణ పత్రిక)

సమాజంలో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలని షాబాద్ సీఐ లక్ష్మీరెడ్డి సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని హితవు పలికారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా వాహనదారులతో పాటు అమాయక ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదేనని, వాహనం నడిపే సమయంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. మద్యం సేవించిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవింగ్ చేయకూడదని, సురక్షిత ప్రయాణమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని పేర్కొన్నారు. ఇక సమాజంలో యువతను పెడదారి పట్టిస్తున్న గంజాయి, డ్రగ్స్, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వ్యసనాలు జీవితాలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా కుటుంబాల ప్రశాంతతను దెబ్బతీస్తాయని తెలిపారు. యువత చెడు మార్గాలను వీడి విద్య, ఉద్యోగం, ఉపాధి, సమాజ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు.. పోలీసులకు సమాచారం ఇవ్వండి**

సమాజంలో ఎవరైనా తప్పులకు పాల్పడినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా ప్రజలు స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సీఐ లక్ష్మీరెడ్డి స్పష్టం చేశారు. అలాంటి విషయాలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు సహకరించాలని కోరారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ, సమాజంలో గౌరవప్రదంగా జీవించడం ప్రతి పౌరుడి



బాధ్యతని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించి నేరరహిత, సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని షాబాద్ సీఐ లక్ష్మీరెడ్డి పిలుపునిచ్చారు.

# డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

కల్వకుర్తి నవంబర్ 22 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం కోలుకులపల్లి గ్రామంలో పద్మావతీ మెడికల్ క్లినిక్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని వాసవి ఐ హాస్పిటల్ సహకారంతో నవంబర్ 23న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ 59వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరంలో ప్రజలకు కంటి సంబంధిత సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, కంటి వ్యాధులకు సంబంధించి నిపుణులైన వైద్యుల సలహాలు అందించ నున్నారు. అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు కంటి ఆపరేషన్లు కూడా చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమ నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమ నిర్వాహకులు: పోలె మహేష్ 11వ వార్డు సభ్యులు, కోలుకులపల్లి గ్రామ పంచాయతీ రంగారెడ్డి జిల్లా స్పేరో ఉపాధ్యక్షులు.

# వివాహ వేడుకల్లో సందడి చేసిన మాజీ ఉపసభాపతి యం. పద్మా దేవేందర్ రెడ్డి

- పలు ఫంక్షన్ హాళ్లలో వివాహాలకు హాజరు..
- నూతన వధూవరులకు ఆశీస్సులు..
- నిశ్చితార్థ వేడుకల్లోనూ పాల్గొని కాబోయే దంపతులకు శుభాకాంక్షలు..

మెదక్ జిల్లా ప్రతినిది (తెలంగాణ పత్రిక) 22 నవంబర్







మెదక్ పట్టణంలో ఆదివారం పలు ఫంక్షన్ హాళ్లలో నిర్వహించిన వివాహ, నిశ్చితార్థ వేడుకలకు మాజీ ఉపసభాపతి, ఎం.పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, నాయకులతో కలసి హాజర య్యారు. వివిధ ప్రాంతాలకు చెందిన కుటుంబాల ఆహ్వానం మేరకు ఆయా శుభకార్యాలకు చేరుకున్న వారు నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల తో నిండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పట్టణం లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన నిశ్చితార్థ వేడుకల్లోనూ పాల్గొన్నారు. కాబోయే వధూవరులను ఆశీర్వదించి, వారి నూతన జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభకార్యాలకు హాజరై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆప్యాయంగా ముచ్చటిం చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, హవేళి ఘనపూర్ సర్పంచ్ మ్యాకల సాయిలు, నాయకులు గడ్డమీద కిష్ట గౌడ్, ప్రభు రెడ్డి, రామచంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిపేట వైద్య విద్యా సంస్థకు అనంతుల మదన్ మోహన్ పేరు

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఇక పై 'అనంతుల మదన్ మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్'గా గుర్తింపు

సంగుసూరు, నవంబరు 22(తెలంగాణ పత్రిక):





సిద్ధిపేట జిల్లాలో వైద్య విద్య, వైద్య సేవల రంగంలో కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. సిద్ధిపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు దివంగత మాజీ మంత్రి, సిద్ధిపేట మాజీ ఎమ్మెల్యే అనంతుల మదన్ మోహన్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ 2026 నవంబర్ 20వ తేదీన జీవో నంబర్ 178ను విడుదల చేసింది. దీంతో సిద్ధిపేట వైద్య కళాశాల ఇకపై 'అనంతుల మదన్ మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్'గా పిలుస్తారు. ఈ నెల 19వ తేదీన సిద్ధిపేట పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటన చేశారు. రాష్ట్రానికి, ముఖ్యంగా సిద్ధిపేట ప్రాంతానికి దివంగత అనంతుల మదన్ మోహన్ చేసిన సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలకు ఆయన పేరు పెట్టనున్నట్లు ప్రకటిం చారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నెల 20వ తేదీన అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబరు 178 ప్రకారం సిద్ధిపేటలో ఇప్పటికే మంజూరైన, స్థాపించిన అయిదు వైద్య సంస్థల పేర్లకు అనంతుల మదన్ మోహన్ పేరును ముందుగా చేర్చనున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, బీఎస్సీ అనుబంధ ఆరోగ్య విజ్ఞానశాస్త్ర కళాశాల, ఆయుష్ సమీకృత ఆసుపత్రి పేర్లకు 'అనంతుల మదన్ మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' అనే పేరును ముందుగా చేర్చాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయా సంస్థల ప్రత్యేక గుర్తింపులు, పరిపాలనా వ్యవస్థలు, విద్యా సంబంధిత విధానాలు, నియంత్రణ పరమైన ఏర్పాట్లు యథా తథంగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. దివంగత అనంతుల మదన్ మోహన్ తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు. తెలంగాణ ప్రజాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆయన అనంతుల మదన్ మోహన్ మొదటి సారి 1970 సవత్సరంలో తెలంగాణ వాదంతో జరిగిన సిద్ధిపేట ఉప ఎన్నికలో తెలంగాణ ప్రజాసమితి తరపున భారీ మెజారిటీతో గెలిచి తెలంగాణ ఆకాంక్ష ప్రజల్లో ఉందని రుజువు చేశారు. అప్పటి నుంచి వరుసగా గెలిచి 1985 వరకు సిద్ధిపేటకు ప్రాతినిధ్యం వహించారు. 1983 లో ఎన్టీఆర్ ప్రభజనంలోనూ సిద్ధిపేట నుంచి గెలిచి 1983 నుంచి 1985 వరకు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. సిద్ధిపేట ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రి గా, ప్రతిపక్ష నేతగా పని చేసిన అనంతుల మదన్ మోహన్ సిద్ధిపేట అభివృద్ధికి చేసిన కృషి మరువలే నిది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసిన మదన్ మోహన్ సిద్ధిపేట జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధికి కృషి చేశారు. ఆయన వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే నంగునూరులోని ఆరు పడక ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను, రాష్ట్రానికి చేసిన కృషిని గౌరవిస్తూ ఆయన పేరును సిద్ధిపేట వైద్య విద్యా సంస్థకు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక ప్రముఖ ప్రజాప్రతినిధి సేవలను ప్రభుత్వ వైద్య విద్యా సంస్థ పేరుతో చిరస్థాయిగా నిలిపే నిర్ణయంగా దీనిని చూడవచ్చు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 178 అమలుకు సంబంధించి వైద్య విద్య సంచాలకుడు, సిద్ధిపేట జిల్లా కలెక్టర్, సంబంధిత సంస్థల అధిపతులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వుల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు సంతకం చేశారు. సిద్ధిపేటలో వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, అనుబంధ ఆరోగ్య విజ్ఞానశాస్త్ర కళాశాల, ఆయుష్ సమీకృత ఆసుపత్రి వంటి వైద్య సంస్థలకు ఒకే పేరును అనుసంధానం చేయడం ద్వారా ఈ ప్రాంత వైద్య విద్యా సంస్థలకు ఒక ప్రత్యేక గుర్తింపు లభించనుంది. అనంతుల మదన్ మోహన్ పేరు ఇకపై వైద్య విద్యా రంగంతో ముడిపడి ఉండనుంది. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 178తో ముఖ్యమంత్రి ప్రకటించిన నిర్ణయం అధికారికంగా అమలులోకి వచ్చింది. సిద్ధిపేట వైద్య విద్యా సంస్థకు అనంతుల మదన్ మోహన్ పేరు పెట్టడం ఆయన సేవలకు ప్రభుత్వం అందించిన గౌరవప్రద గుర్తింపుగా నిలవనుంది.



మదన్ మోహన్ పేరు హర్షణీయం

- సయ్యద్ మిస్కిన్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్, సిద్ధిపేట

సిద్ధిపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు తొలి తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట మాజీ ఎమ్మెల్యే దివంగత అనంతుల మదన్ మోహన్ పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని సిద్ధిపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ మిస్కిన్ అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాసనసభ్యుడి గా, మంత్రిగా పనిచేసిన సమయంలో అనంతుల మదన్ మోహన్ సిద్ధిపేట ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తొలి తరం నాయకుడిగా ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు మదన్ మోహన్ పేరు పెట్టడం వల్ల భవిష్యత్ తరాలకు ఆయన సేవలు గుర్తుండి పోతాయని అభిప్రాయపడ్డారు. ఇకపై సిద్ధిపేట ప్రభుత్వ వైద్య కళాశాల 'అనంతుల మదన్ మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' పేరుతో కొనసాగడం ఆనంద దాయకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటన సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సిద్ధిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, బీఎస్సీ అనుబంధ ఆరోగ్య విజ్ఞాన కళాశాల, ఆయుష్ సమీకృత ఆసుపత్రి పేర్లకు అనంతుల మదన్ మోహన్ పేరును జోడించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దివంగత మదన్ మోహన్ సేవలకు తగిన గుర్తింపు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సయ్యద్ మిస్కిన్ అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

# సైలెన్సర్ మార్చి హారెత్తిస్తే సీజ్..!

- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై కేసు
- వేములవాడలో ప్రత్యేక తనిఖీలు - టౌన్ ఇన్స్పెక్టర్ హెచ్చరిక

వేములవాడ, నవంబర్, 22, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణ పరిధిలో కొందరు యువకులు, మైనర్లు తమ ద్విచక్ర వాహనాలు, కార్లకు కంపెనీ ఇచ్చిన ఒరిజినల్ సైలెన్సర్లను తొలగించి, అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని అతివేగంతో తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. దీనివల్ల రోడ్ల పై వెళ్లే సామాన్య ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు, ఆసుపత్రుల వద్ద ఉండే రోగులు తీవ్ర అసౌకర్యానికి, భయ భ్రాంతులకు గురవడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో టౌన్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ. సముద్రాల రాజు ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం చేసే సైలెన్సర్లు అమర్చిన వాహనాలను, అతివేగంగా నడిపే వారి వాహనాలను గుర్తించి సీజ్ చేస్తున్నామన్నారు. వాహనదారులు, తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు.మైనర్ డ్రైవింగ్ నిషేధం.డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లకు (18 ఏళ్ల లోపు) ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మోటార్ వాహన చట్టం ప్రకారం వాహన యజమాని (తల్లిదండ్రుల) పై కేసులు నమోదు చేయడంతో పాటు భారీ జరిమానాలు, జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.పట్టణ రహదారుల పై అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు అమర్చరాదు. ధ్వని కాలుష్యాన్ని కలిగిస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారి పై కేసులు నమోదు చేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను, వారి వాహనాల స్థితిగతుల ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా బాధ్యత వహించాలని సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం..

- ఎమ్మెల్యే గంద్ర సత్య నారాయణ రావు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్, 22

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండలం చింతలపల్లి, మొగుళ్లపల్లి, మేదరమెట్ల,గుడి పహాడ్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు భూపాలపల్లి శాసనసభ్యులు గంద్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి నవంబర్ 22 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి వెంకటేశ్వర ఫంక్షన్‌హాలులో జరిగిన వివాహ వేడుకకు కల్వకుర్తి. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు కీర్తన సందీప్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ బి ఆర్ ఎస్, యువ నాయకుడు వనరాశి వెంకటేష్, జెడ్పి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ముజఫర్ రహిమాన్, రిపోర్టర్ విష్ణు వర్ధన్ యాదవ్, నాయకులువట్టెల శేఖర్ యాదవ్, కుమ్మరి బుచ్చయ్య మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోళ్ల పై తప్పుడు ప్రచారం తగదు!

- కొనుగోలు కేంద్రాల్లో సజావుగా ధాన్యం సేకరణ
- రైతులు సంతోషంగా ఉన్నారు..జీర్ణించుకోలేక హరీశ్ రావు ఆరోపణలు
- ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించాలి
- ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ఘాటు విమర్శలు

సంగుసూరు, నవంబరు 22(తెలంగాణ పత్రిక):




సిద్ధిపేట నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతోందని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. కొనుగోళ్ల పై ప్రతిపక్ష ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని విమర్శించారు. రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఆదివారం సిద్దన్నపేటలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే రాజకీయ విమర్శలకే పరిమితం కావడం సరికాదన్నారు. సొంత నియోజకవర్గంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్న హరీశ్ రావు, గతంలో అధికారంలో ఉన్నప్పుడు రైతుల సమస్యలను ఎందుకు పరిష్కరించ లేకపోయారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే పీఏసీఎస్ చైర్మన్లుగా ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జాప్యం జరిగిందని ఆరోపించారు. దీనిని బట్టి రైతుల పట్ల గత పాలకుల చిత్తశు ద్ధి ఏమిటో అర్థమవుతోందన్నారు.గత ప్రభుత్వ హయాంలో కొందరు మిల్లర్లు ప్రభుత్వ ధాన్యాన్ని సక్రమంగా అప్పగించకుండా వ్యవహరించారని ఆరోపించారు. అదే మిల్లర్లు ధాన్యాన్ని సొంతంగా పెద్దఎత్తున కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోళ్లపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సన్నరకం వడ్లకు రైతులకు అధిక ధర లభించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరి కోతలకు ముందే ఎక్కువ ధరకు కొనుగోలు చేసే పరిస్థితి కల్పించా మని తెలిపారు. ఐకేపీ, పీఏసీఎస్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాల ను రద్దు చేశారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని యాదగిరి వివరించారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులందరి పైనా ఉందని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం



# గుంతలమయంగా ఎల్వత్ రోడ్డు

- రోడ్డు బాగు చేయాలని రైతుల ఆవేదన
- పట్టించుకోని అధికారులు..



ముధోల్: 22 నవంబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రం నుంచి ఎల్వత్,మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు వెళ్లే ప్రధాన తారు రోడ్డు గుంతలమ యంగా మారింది. రహదారి పై అడుగడుగునా గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహ నదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పై ప్రయా ణం చేయాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.గుంతల కారణం గా వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఈ రహదారిపై పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు రహదారి మరమ్మతుల పై దృష్టి సారించకపోవడం పై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తుంటారు. గుంతల తో రహదారి దుస్థితితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు స్పందించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చి, శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రయా ణికులు, రైతులు, వాహన దారులు కోరుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో గజ రథయాత్ర



తానూర్: 22 నవంబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రం మైన తానూర్ లో విఠలేశ్వరుని ఆలయంలో కార్తీక మాస ఆలయ వార్షికోత్సలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఏడవ రోజు ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పుర వీధుల్లో గజ వాహన రథయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు శోభ యాత్ర మార్గంలో ఇంటింటా భక్తులు పూజలు చేసి హారతులు ఇచ్చారు పాండురంగని(విఠల్ విఠల్) నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పుజారి సచిన్ పాఠక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతుల పోశెట్టి, ఉపాధ్యక్షుడు అనిల్, క్యాషియర్ పోశెట్టి, మాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు పందరి,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, వార్కారి భక్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



కల్వకుర్తి నవంబర్ 22 తెలంగాణ పత్రిక

కడ్తాల్ ఎంబీఏ గార్డెన్లో జరిగిన మక్త మాదారం మాజీ ఉపసర్పంచ్ కృష్ణా నాయక్ కుమారుడి కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహా ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా ,కిసాన్ సెల్ అధ్యక్షులు బాల్ రాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల సురేష్ , మరియు తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో నిబద్ధత - ప్రజా సేవలో మానవత్వం..

- మొగుళ్ళపల్లి మండల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎస్ఐ ముప్పు సురేష్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 22

ఖాకీ దుస్తులు వేసుకుంటేనే కఠినంగా ఉండాలనే రూల్ ఎక్కడా లేదని, ఆ ఖాకీ వెనుక కూడా మానవత్వం, సేవా గుణం ఉంటాయని నిరూపిస్తు న్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్..పోలీస్ శాఖలో ఉన్న విధులను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేసే గుణంతో మండల ప్రజల అభిమానాన్ని చూరగొంటు న్నారు. పోలీస్ శాఖలో అప్పగించిన ప్రతి విధిని తు.చ. తప్పకుండా నిర్వహించడంలో ముప్పు సురేష్ ముందుంటారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాల అరికట్టడం, రాత్రి గస్తీ నిర్వహణ వంటి విధులన్నిం టినీ అత్యంత అప్రమత్తంగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు స్టేషన్ కే పరిమితం కాకుండా, ఫీల్డ్ లో ఉంటూ..ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. పోలీస్ ఉద్యోగం అంటే కేవలం కేసులు పెట్టడం కాదు..ప్రజలకు సేవ



చేయడం అనే సిద్ధాంతాన్ని ఆయన నమ్ముతారు. అందుకే స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితుడిని తన కుటుంబ సభ్యుడిలా ఆదరిస్తారు.వృద్ధులు, మహిళ లు, పేదల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో వింటూ, వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తారు. ఆయన లోని ఈ సేవా గుణమే మండల ప్రజలను ఆకట్టుకు ంటోంది. నేరస్తుల పట్ల, అసాంఘిక శక్తుల పట్ల ఎక్కడా రాజీపడకుండా కఠినంగా వ్యవహరిస్తారు. అదే సమయంలో అమాయకులు, బాధితుల పట్ల మృదువుగా, మానవత్వంతో వ్యవహరిస్తారు. ఈ సమతుల్య పోలీసింగ్ వల్లనే మొగుళ్ళపల్లి మండలం లో నేరాలు గణనీయంగా తగ్గాయని ప్రజలు చెబుతున్నారు. మండలంలోని యువత మత్తు పదార్థాలు, గంజాయి, పేకాట వంటి చెడు వ్యసనాల బారిన పడకుండా ఆయన ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, కళాశా లల్లో అవగాహన సదస్సులు పెట్టి, యువతను చైతన్యవంతులను చేస్తున్నారు. యువతకు ఆయన ఒక మార్గదర్శిగా, ఒక అన్నగా మారారు. ఆయన నిజాయితీ, నిబద్ధత, సేవా గుణాన్ని చూసి జిల్లా ఉన్నతాధికారులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల నుండి వస్తున్న అభిమానం, అధికారుల నుండి వస్తున్న మన్ననలు ఆయనను మరింత బాధ్యతగా పనిచేసేలా చేస్తున్నాయి. ఇలాంటి ఆఫీసర్లు ఉంటే పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని మండల ప్రజలు కొనియాడుతున్నారు.ఇలా విధులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజాసేవ గుణంతో ముందు కు సాగుతున్న ఎస్ఐ ముప్పు సురేష్ మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మొగుళ్ళపల్లి మండల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

# కబడ్డీలో సత్తా చాటిన మగ్ధుంపూర్ విద్యార్థిని..

- క్రీడా ప్రతిభకు లభించిన రాష్ట్రస్థాయి గుర్తింపు
- గ్రామీణ విద్యార్థిని ఘనత.. కబడ్డీలో రాష్ట్ర స్థాయికి ఎంపిక
- అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయికి జాప రేణుక

నంగునూరు, నవంబరు 22(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జాప రేణుక రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై గ్రామానికి, పాఠశాలకు గర్వ కారణంగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు దాసరి సుధాకర్ ప్రోత్సాహంతో వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజు మార్గదర్శకత్వంలో కబడ్డీలో మెళకువలు నేర్చుకున్న రేణుక తన ప్రతిభతో అంచెలంచెలుగా ఎదిగింది. పాఠశాల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి మండల స్థాయి ఎస్జీఎఫ్ 14 ఏళ్లలోపు బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైంది. మండల స్థాయి పోటీల్లో రేణుక ప్రాతినిధ్యం వహించిన పాఠశాల జట్టు ప్రథమ బహుమతి సాధించడంతో ఆమె జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైంది. గత నెలలో సిద్ధిపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల్లో నంగునూరు మండలం తరఫున బరిలోకి దిగిన రేణుక డిఫెండర్‌గా, రైడర్‌గా అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆమె ఆటతీరుతో నంగునూరు మండల జట్టు జిల్లా స్థాయిలో మూడో స్థానాన్ని సాధించింది. దీంతో సెలెక్టర్లు ఆమెను జోనల్ స్థాయి (ఉమ్మడి మెదక్ జిల్లా) జట్టుకు ఎంపిక చేశారు. ఈ నెల 19న మెదక్ పట్టణంలో నిర్వహించిన జోనల్ స్థాయి కబడ్డీ పోటీల్లోనూ రేణుక



తన ఆల్‌రౌండ్ ప్రతిభను చాటుకుంది. డిఫెండర్‌గా, రైడర్‌గా రాణించి సిద్ధిపేట జిల్లా జట్టు రెండో స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. దీంతో సెలెక్టర్లు ఆమెను రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు మహ బూబాబాద్‌లో మూడు రోజులపాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు ఆదివారం మధ్యాహ్నం రేణుక బయలుదేరి వెళ్లింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జాప రేణుకతో పాటు చిన్నారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజును మగ్ధుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్, ఉప సర్పంచి లాస్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బండారి లక్ష్మి, మాజీ సర్పంచులు అచ్చిన మల్లయ్య, మయోజు చక్రపాణి, కడారి ప్రభాకర రెడ్డి, మాజీ ఎంపీటీసీ బట్ట బలరత్నం, గ్రామ పెద్దలు వాసరి యాదమల్లు, అచ్చిన సత్తయ్య, శేరి సురేందర్ రెడ్డి, మంత్రి కొమురయ్య, అలిబిల్లి నర్సింగ రావు, పాకాల రాజయ్య, పాలెపు లచ్చాగౌడ్, మాయోజు రాజు, తాటికొండ రాజు, అచ్చిన హరికిషన్, జెల్ల పోచయ్య, పోతిరెడ్డి రాములు, స్వామి, పాలెపు శ్రీనివాస్, బట్ట



బాలకిషన్, తిరుపతి, వాసరి శ్యామ్, జాప హరికిషన్, పలారపు పరమేశ్వర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి, ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశు రాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్మీరు రాజయ్య, అనరాజు స్వప్న, కల్లూరి నర్సింలు, విజయలక్ష్మి తదితరులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రేణుక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు, మండలానికి, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించ గలరని ఈ విజయం మరోసారి నిరూపించిందని పలువురు పేర్కొన్నారు.

# వేములవాడలో అసెంబ్లీ స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశం

- యూత్ కాంగ్రెస్ ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తాం
- ప్రభుత్వ పథకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలి - న్యాత నవీన్

వేములవాడ, నవంబర్, 22, తెలంగాణ పత్రిక.

వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోవడగాని వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ.వేములవాడ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పై ఉందన్నారు. వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నియోజకవర్గానికి తీసుకువస్తున్న అభివృద్ధి కార్య క్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతం గా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా యూత్ కాంగ్రెస్ నాయకులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు.యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించా లని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య లను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి మండలంలో యూత్ కాంగ్రెస్ కమిటీలను సమన్వయంతో పనిచేసేలా తీర్చిదిద్దాలని, గ్రామస్థాయిలో యువతను సంఘటితం చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పిలుపు నిచ్చారు.రాబోయే రోజుల్లో యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యం లో ప్రజా సమస్యలపై కార్యక్రమాలు, యువతకు సంబంధించిన సమస్యల పై చర్చలు, పార్టీ బలో పేతానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోవడగాని వెంకటేష్ కు, వేములవాడ నియోజకవర్గంలోని



అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలకు, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తల కు న్యాత నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. యువత ఐక్యతతో, నాయకుల సమన్వయంతో యూత్ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ, ఆది శ్రీనన్న నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా న్యాత నవీన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోవడగాని వెంకటేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు నాగ మురళి, సందెల శేషి కుమార్, చలుకల శ్రీకాంత్, ప్రశాంత్, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, చందుర్తి మండల అధ్యక్షుడు సంతపూరి బాలు రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు రోమాల ప్రవీణ్, కొనరావుపేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్,అర్బన్ మండల అధ్యక్షుడు చిట్ల శ్రీను, కథలాపూర్ మండల అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, కొనరావుపేట కోఆర్డినేటర్ నవీన్, రాజు, సాగర్ జోష్, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, వినయ్, శ్రీను తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడిగా తిరుపతి చారి ప్రమాణం

ఇల్లంతకుంట, నవంబర్ 22 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మండల నూతన అధ్యక్షుడిగా దేశరాజు తిరుపతి చారి ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షులు చందనగిరి గోపాల చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది.ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతి చారి మాట్లాడుతూ సంఘాన్ని అన్ని విధాలా బలోపేతం చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తామన్నారు. సంఘ సభ్యులందరి సహకారంతో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి పాటుపడతామని స్పష్టం చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ విశ్వకర్మలే విశ్వ గురువులని కొనియాడారు. స్వర్గాన్ని, రావణ లంకను నిర్మించిన ఘనత విశ్వకర్మదేనని, మానవాళికి అవసరమైన ప్రతి వస్తువును తొలిసారి సృష్టించిన వారి వారసులే నేటి విశ్వబ్రాహ్మణులని పేర్కొన్నారు. అటువంటి గొప్ప వారసత్వం కలిగిన సంఘం నేడు వెనుకబడి ఉండటం బాధాకరమన్నారు. అందరూ ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంఘ భవనం కోసం ఎమ్మెల్యేతో మాట్లాడి నాలుగు గుంటల స్థలం కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సాహిత్య వినయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బాగోజి ఆంజనేయులు, కొలనూరు శంకర్, దర్శనాలు శంకరయ్య, చందనం రఘుపతి తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని విశ్వబ్రాహ్మణ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**నూతన పాలకవర్గం**

అధ్యక్షులు: దేశరాజు తిరుపతి చారి, ప్రధాన కార్యదర్శి కోడి ముంజ రవీంద్ర చారి, కోశాధికారి: రాంపల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు: గోలకొండ



మల్లయ్య, తిప్పారపు ఓంకారం, తిప్పారం స్వామి, కొత్తపల్లి తిరుపతి, ఉపాధ్యక్షులు: ఎర్రోజు గోపాల చారి, కోడి ముంజ తిరుపతి, తిప్పారపు రాజమౌళి, సలహాదారులు రమేష్ వెలిశాల, కిషన్, ఉమ్మడి ఆంజనేయులు, కట్ట లక్ష్మణ చారి, లుంకోజు చంద్రం, రోజు రవితేజ, వేములవాడ రమణాచారి, రేవోజు శ్రీకాంత్, నాగసముద్రాల బాలకృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు రేవోజు శ్రీనివాస్ చారి, వడకాపురం శ్రీకాంత్ చారి

# మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 22

మంది రోగులకు పరీక్షలు కార్డియాలజీ, న్యూరో, నెఫ్రాలజీ, యూరలజీ తదితర విభాగాల్లో సేవలు సింగరేణి సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగముగా ఆదివారం నాడు కిమ్స్ హాస్పిటల్, ఖమ్మం వారిచే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించ బడింది. ఈ మెడికల్ క్యాంప్ నందు కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ వైద్య నిపుణులు సేవలు అందించారు. ఈ సందర్భం గా ఏ సి ఎం ఓ ఎం. ఉష మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణిలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ





సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, ప్రతీ రెండవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని, కావున ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలనికోరారు. సింగరేణి ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 94 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా రోగుల సంఖ్య కార్డియాలజీ : 31, న్యూరాలజీ: 39, నెఫ్రాలజీ: 05, యురాలాజి : 19, మొత్తం - 94 మంది అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు లో హెల్త్ ఆఫీసర్ డి లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా పేర్ల మహేష్ ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ పత్రిక దేవరకొండ నవంబర్ 22:

దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ (రి.నెం.432/26) నూతన ప్రధాన కార్యదర్శిగా పేర్ల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో క్లబ్ అధ్యక్షులు జంతుక లింగం అధ్యక్షతన ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు బోయిని చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవస్థాపక సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులు, సుమారు 30 మంది పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. అందరి ఏకాభిప్రాయంతో ప్రధాన కార్యదర్శి పదవికి పేర్ల మహేష్ పేరును ప్రతిపాదించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం: పేర్ల మహేష్

అనంతరం నూతన ప్రధాన కార్యదర్శి పేర్ల మహేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మీడియా మిత్రులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు జంతుక లింగం నాయకత్వంలో, ఉపాధ్యక్షులు బోయిని చంద్ర మౌళి మరియు ఇతర సీనియర్ సభ్యులు పగిడిమర్రి యాదగిరి, బత్తుల సురేష్, నాగిళ్ల రవి, ఇరగదిండ్ల కృష్ణ, వనం శీను, పులిజాల గోవర్ధన్, దువ్వ ప్రవీణ్, గోరటి అంజి, హుస్సేన్, గోవర్ధన్, సుధాకర్, సాయి బాబా, హరిల సహకారంతో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్టుకు బీమా సౌకర్యం కల్పించడంతో పాటు, పాత్రికేయుల సంక్షేమం, ఐక్యతే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన ప్రధాన కార్యదర్శిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# చందనవెల్లి పరిశ్రమలో అగ్నికీలలు

- ట్రీ ఫాయిల్ కంపెనీలో ప్రమాదం.. ముగ్గురికి గాయాలు
- ప్రమాదంతో పారిశ్రామిక ప్రాంతంలో కలకలం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 ( తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం చందనవెల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం అగ్నిప్రమాదం తీవ్ర కలకలం సృష్టించింది. అక్కడి ట్రీ ఫాయిల్ పరిశ్రమలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. పరిశ్రమలో మంటలు వ్యాపిస్తున్నట్లు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ముగ్గురు





వ్యక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే అగ్నిప్రమాదం ఎలా సంభవించింది? ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? అనే విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది. పరిశ్రమలో జరిగిన ఆస్తి నష్టం పై కూడా స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలపై సంబంధిత అధికారులు విచారణ చేపడితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# పరిపాలన దృష్ట్యా నేటి ప్రజావాణి రద్దు - కలెక్టర్ దివాకర టి ఎస్

ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)

పరిపాలనా అవసరాల దృష్ట్యా సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు ఇతర పనుల వల్ల కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండరని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సమర్పించవచ్చని తెలిపారు. ప్రజలు విషయాన్ని గమనించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## సింగరేణి వైద్యుల ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం విజయవంతం



మందమర్రి మండలం (రామకృష్ణాపూర్) : తెలంగాణ పత్రిక

రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్‌లో ఆదివారం రోజున సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 115 మంది రోగులు పాల్గొని వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకుని నిపుణులైన వైద్యుల సలహాలు చికిత్స పొందారని సింగరేణి వైద్యులు తెలిపారు. ఈ శిబిరంలో గుండె నరాల జీర్ణకోశ సంబంధిత వ్యాధులు తదితర సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయి. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను తమ ప్రాంతంలోనే పొందే అవకాశం కల్పించిన సింగరేణి యాజమాన్యానికి రోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మధుకుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మదర్ సాహెబ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బోర్లు వేయాలన్న పాత బోర్లు కడిగించాలన్న అనుమతులు తప్పవా?

- ప్రభుత్వ నిబంధనలతో సతమతమవుతున్న మాడుగులపల్లి మండల రైతులు
- సాగు సమయంలో అన్నదాతకు తప్పని అవస్థలు

మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 22:(తెలంగాణ పత్రిక):-



వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనలు కొత్త తలనొప్పినిగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాడ్గులపల్లి మండలంలోని పలు గ్రామాలలో బోర్లు వేయాలన్న ఇప్పటికీ ఉన్న పాత బోర్లు కడిగించి నీటి సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నా ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అనటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ పరిస్థితులు భూగర్భ జలాలు తగ్గిపోవడంతో రైతులు సాగునీటి కోసం బోర్లపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో కొత్త బోరు వేసుకోవాలన్నా పాత బోరుకు మరమ్మతులు చేయించుకోవాలన్న నిబంధనలపై స్పష్టత లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడుల కోసం అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులకు బోర్ల అనుమతులు ప్రక్రియ మరింత భారంగా మారుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగు సమయంలో ఆలస్యం జరిగితే పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సంబంధిత రెవిన్యూ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు బోర్లు ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలను అవగాహన కల్పించాలని పాత బోర్ల మరమ్మతు విషయంలో స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మోడీ సంక్షేమ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష..

-బిజెపిపార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 22

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మోసపూరిత హామీలపై భారతీయ జనతా పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అడ్డగోలు హామీలను గుప్పించి, అమాయక ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచిస్తోందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి పథకాలన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, కేవలం మీడియా ముందు మాయమాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని, పాలన గాలికొదిలేసి కాంగ్రెస్ నాయకులు కలెక్షన్లలో మునిగిపోయారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసి, వంచించి ఎక్కువ కాలం అధికారంలో ఉండలేరు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది. కాంగ్రెస్ పార్టీని గద్దె దించడం ఖాయం అని మోరే వేణుగోపాల్ రెడ్డి సంచలన హెచ్చరిక చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి చేస్తున్న మేలును ఆయన వివరించారు. కేంద్రం ఇస్తున్న రేషన్ బియ్యం, కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి సంక్షేమ పథకాల వల్లే తెలంగాణలో పేదల బతుకులు వెలుగుతున్నాయని పేర్కొన్నారు. మోడీ లేకపోతే తెలంగాణలో పాలననే లేదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. మొగుళ్ళపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో, ప్రతి గడపలో మోడీ సంక్షేమ పథకాలను వివరించి, ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, యువమోర్చా నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బలం

GENERAL NEWS

## టిఆర్పి కోరుట్ల నియోజకవర్గ యువత ఇన్చార్జిగా గుండాల సాగర్ నియామకం

-టిఆర్పిలోకి ఆహ్వానించిన జగిత్యాల జిల్లా యువత అధ్యక్షుడు ప్రకాష్



జగిత్యాల, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా టిఆర్పి యువజన విభాగం అధ్యక్షుడు గుడ్ల ప్రకాష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు జరిగాయి. కోరుట్ల నియోజకవర్గానికి చెందిన గుండాల సాగర్ ఇబ్రహీంపట్నం మండల యువత అధ్యక్షునిగా కొనసాగుతూ కోరుట్ల నియోజకవర్గ యువత ఇన్చార్జిగా నియమకం అయ్యారు. జగిత్యాల జిల్లా యువజన సంయుక్త కార్యదర్శిగా అంకితి శ్రీకాంత్ నియామకం జగిత్యాల పట్టణ శాఖలో పట్టణ గౌరవ అధ్యక్షునిగా మైదం దశరథం పట్టణ శాఖ గౌరవ సలహాదారులుగా చిగుర్ల మల్లయ్య సంయుక్త కార్యదర్శిగా కొంగ నరహరి పట్టణ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామిల రవీందర్ నియామకమయ్యారు.జగిత్యాల పట్టణశాఖలో కట్లకుంట గంగా రాజం చిట్యాల గంగారం టిఆర్పిలో చేరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొలగని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్ భీమినిపెల్లి ఉదయ జగిత్యాల పట్టణ యూత్ అధ్యక్షుడు పన్నీర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల కబడ్డీ

- పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు



మెదక్ జిల్లా ప్రతినిది (తెలంగాణ పత్రిక) 22 నవంబర్

ఈ నెల 23-11-2026 నుండి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు ఆదివారం ఉదయం మెదక్ నుండి బయలుదేరింది. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు మాట్లాడుతూ, ఈ నెల 23 నుండి 25వ తేదీ వరకు తొర్రూరులో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా బాలబాలికల జట్లు పాల్గొంటాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సహకారంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అవసరమైన కబడ్డీ కిట్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. క్రీడాకారులు ఆదివారం ఉదయం 8:00 గంటలకు మెదక్ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పోటీలలో పాల్గొనేందుకు బయలు దేరినట్లు తెలిపారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు SGF మెదక్ జిల్లా చైర్మన్ మరియు గౌరవ జిల్లా అదనపు కలెక్టర్ గారు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నవీన్ యాదవ్ దంపతులు



హైదరాబాద్, నవంబర్ 22 (జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక):

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కుటుంబంలో జరిగిన వివాహ వేడుకకు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వి. నవీన్ యాదవ్ తన సతీమణితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. వేడుకలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు నవీన్ యాదవ్ దంపతులకు ఘన స్వాగతం పలికారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 22 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ , D.L.P.O. శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామ ప్రజలందరూ ఈ పథకంపై అవగాహన కలిగి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీరటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రంజిత్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య, నాయకులు



తొంట అశోక్, రక్షిత్ గౌడ్, గూడెపు లక్ష్మణ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కప్ క్యారమ్స్ పోటీల్లో..వల్మిడి విద్యార్థిని ప్రతిభ

- మాచర్ల సాత్వికకు రూ.6 వేల నగదు బహుమతి, మెమొంటో అందజేత..

పాలకుర్తి,నవంబర్ 22(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు నిర్వహించిన కలెక్టర్ కప్ జిల్లా స్థాయి అండర్-14 క్యారమ్స్ పోటీల్లో వల్మిడి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మాచర్ల సాత్విక ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ పోటీల్లో సాత్వికకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వాన్ని పి. మురళి, యం. రవీందర్ అందించారు. వారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో పోటీల్లో పాల్గొని సాత్విక ఈ విజయాన్ని సొంతం చేసుకుంది.ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా విద్యార్థినికి రూ.6,000 నగదు బహుమతితో పాటు మెమొంటో అందజేశారు. విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,



గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సాత్వికను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదాన కార్యక్రమం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 22

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో కొలువై ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల గోవింద నామస్మరణలు, స్వామివారి నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు తుమ్మల కరుణాకర్ రెడ్డి, దామోదర్, అనంతాచారి, కంబాలపల్లి అండాలు, కొత్త జంగయ్య, ఆవుల చంద్రకళ, రాధారపు రమేష్, బట్టు నరసింహ, మీసాల ముత్యాలు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, కూర వెంకటేశం, ఎస్. నరసింహ, గురుకుల కుమార్ గౌడ్, బొడిగ వెంకటేశం, ప్రతాపురం శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు సింహాద్రి హాస్పిటల్ యాజమాన్యం, హయత్‌నగర్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆలయ పాలకమండలి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం దేవస్థానం సిబ్బంది ఈవో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం రోజున పర్యటించారు ముందుగా నర్మాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు యాదిలాల్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన అనంతరం ఇటీవల ముస్తఫానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరబోయిన రమేష్ కొడుకు



వివాహం జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు ఎగదండి అర్జున్ మౌనిక దంపతుల కుమార్తె ఏగదండి ఆద్విక జన్మదిన సందర్భంగా చిన్నారికి శు భాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు మండలానికి వచ్చిన కేటీఆర్ కు బిఆర్ఎస్ నేతలు ముందుగా ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో నఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



తోట ఆగయ్య మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గండ్యదపు రాజు పెద్దవేని వెంకట యాదవ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు రాజారాం చేరాల వెంకటస్వామి గౌడ్ ఏగదండి స్వామి బండ రమేష్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటేలో మెరిసిన అక్కెనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులు

- నిత్యకు గోల్డ్.. నిక్షితకు బ్రోంజ్ మెడల్

నంగునూరు , నవంబరు 22(తెలంగాణ పత్రిక);

మూడవ ప్రెసిడెంట్స్ కప్ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో అక్కెనపల్లి పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినులు సత్తా చాటారు. కరాటే కాటా విభాగంలో ఎన్. నిత్య ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించగా, నిక్షిత తృతీయ స్థానంలో నిలిచి బ్రోంజ్ మెడల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తరి పద్మ, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ సెన్సాయ్ బి. రమేష్ తదితరులు అభినందనలు తెలిపారు. విద్యార్థినులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన కరాటే టీచర్ భూక్య అనితను పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య అభినందించారు. విద్యార్థినుల విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేతలను సీనియర్ అధ్యాపకులు డా. ఎస్. శ్రీనివాస్, సి.హెచ్. రజని, ఎ. శ్రీనివాస్, ప్రభాకర్, మహేందర్, రవీందర్, సంధ్య, ముంతాజ్, శ్రీనివాస్, షబానా తదితర ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# బెల్ట్ షాపుల జోరు .. ఎక్సైజ్ మొద్దు నిద్ర

- మండలంలో జోరుగా బెల్ట్ షాపు దందా
- సామాన్యుని కుదిపేస్తున్న బెల్టు షాపుల మహమ్మారి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో వైన్ షాపుల సిండికేట్ వల్ల అధిక ధరలకు మద్యం అమ్ముతూ సామాన్య కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో మునిగిపోతున్నాయి మండల కేంద్రంతోపాటు గ్రామాలలో వైన్ షాపులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులను విపరీతంగా పెంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారిక ధరల కంటే అధికంగా మద్యం విక్రయించడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలు ప్రాంతాల్లో ఒక్కో బాటిల్ పై రూ20 నుంచి రూ 50 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బెల్ట్ షాపులు దందా జోరుగా కొనసాగుతుంది రోజంతా కష్టపడిన డబ్బును బెల్ట్ షాపులకి ధారపోయవలసి వస్తుందని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు ముడుపులు అందిస్తూ బెల్ట్ షాప్ నిర్వాహకులకు బాసటగా నిలుస్తున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకుల నుండి ఎక్సైజ్ అధికారులకు ముడుపులు పోతున్నాయని మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని సిండికేట్ యజమానులు ధీమా వ్యక్తం చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు మద్యం కూడా కల్తీ మద్యం అమ్ముతున్నారని ప్రజలు ఆవేదన చెందుతు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపు దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనధికార బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో కూడా మద్యం అందుబాటులోకి తీసుకురావడంతో యువత, కూలీలు మద్యం వ్యసనానికి గురవుతున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. కుటుంబాల ఆదాయం మొత్తం మద్యానికే ఖర్చవడంతో అనేక కుటుంబాలు అప్పుల బారిన పడుతున్నాయి. అధిక ధరలు, అప్పుల ఒత్తిడి, కుటుంబ కలహాల కారణంగా కొంతమంది మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ఘటనలు మండలంలో చోటుచేసుకుంటున్నాయని ఆయా గ్రామాల స్థానికులు చెబుతున్నారు.బెల్ట్ షాపుల నియంత్రణలో అధికారుల నిర్లక్ష్యం ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. సిండికేట్ విధానంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని అక్రమ బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని, మద్యం విక్రయాలను నియంత్రించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

- చౌదరిగుడ గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 22 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం పోలియోకేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమం నుంచి మిగిలిపోకూడదని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని స్పష్టం చేశారు. చిన్నారుల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌదరిగుడ గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం వార్డు సభ్యులు తాళ్ల జయమ్మ,,బక్క రాజు , వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ సారస్వత పరిషత్తు వేదిక పై లక్ష్మీదేవిపల్లి విద్యార్థుల ప్రతిభ

- రుద్రమదేవిగా శ్రీహిత అభినయం..
- అక్షయ కవితకు నగదు పురస్కారం
- ఇద్దరు విద్యార్థులకు రూ.500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు
- ఉపాధ్యాయుడు మహేంద్రారెడ్డి కృషికి అభినందనలు

నంగునూరు, నవంబరు 22(తెలంగాణ పత్రిక):




చదువుతో పాటు సాహిత్యం, కళలు, సాంస్కృతిక రంగాల్లోనూ గ్రామీణ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. దీనికి నిదర్శనంగా హైదరాబాద్ లో తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించిన కార్యక్రమాల్లో సిద్ధిపేట జిల్లా సిద్ధిపేట రూరల్ మండలం లక్ష్మీదేవిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఇద్దరు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ప్రోత్సాహక నగదు బహుమతులు సాధించారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని మొగుళ్ల శ్రీహిత ఏకపాత్రాభినయం విభాగంలో వీరనారి రుద్రమదేవి పాత్రను అద్భుతం గా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆమె నటనా ప్రతిభకు గుర్తింపుగా రూ.500 నగదు ప్రోత్సాహక బహుమతిని అందుకుంది. అదే పాఠశాల విద్యార్థిని దండు అక్షయ తాను రచించిన కవితతో ప్రతిభను చాటుకుంది.ఆమె కవితకు ప్రోత్సాహక బహుమతిగా రూ.500 నగదు పురస్కారం లభించింది. శాంతా వసంతా ట్రస్ట్ అధినేత వర ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అక్షయ ఈ నగదు బహుమతిని అందుకుంది. ఈ విద్యార్థుల విజయాల వెనుక పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పిన్నింటి మహేంద్రారెడ్డి ప్రోత్సాహం, చొరవ ఎంతో ఉంది. విద్యార్థుల్లో దాగి ఉన్న సాహిత్య, కళాత్మక ప్రతిభను గుర్తించి, కొంతమంది విద్యార్థులను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి తీసుకెళ్లి వివిధ పోటీల్లో పాల్గొనేలా ఆయన ప్రోత్సహించారు. అప్పటికప్పుడు పోటీల్లో పాల్గొనే అవకాశాలను కల్పించి విద్యార్థులను ప్రోత్సహించడం విశేషం. ఆయన ప్రోత్సాహంతోనే శ్రీహిత ఏకపాత్రాభినయం లో, అక్షయ కవితా రచనలో బహుమతులు సాధించి పాఠశాల కీర్తిని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మామిడాల గౌరీమోహన్, గ్రామ సర్పంచ్ పోతుల రమేష్, ఏఏపీసీ చైర్మన్ మేకల ప్రమీల, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, తల్లిదండ్రులు విద్యార్థినులు శ్రీహిత, అక్షయలను అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఉన్నత వేదికలపై ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయులు పిన్నింటి మహేంద్రారెడ్డిని ప్రత్యేకంగా ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే రాష్ట్రస్థాయి వేదికలపై సైతం రాణించగలరని ఈ ఇద్దరు విద్యార్థుల విజయం నిరూపించింది. లక్ష్మీదేవిపల్లి పాఠశాలకు పేరు తీసుకొచ్చిన విద్యార్థిను లను చూసి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను

# ఆశీర్వదించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 22: (తెలంగాణ పత్రిక): -



మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహాది శుభకార్యాలకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి ఆత్మీయంగా పలకరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, వారి నూతన వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కలకాలం అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదిం చారు. వివాహ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో సందడి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- నూతన వధూవరులకు ఆశీస్సులు.. కమిషనర్ సునీత రెడ్డి కుటుంబానికి అభినందనలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 22, ( తెలంగాణ పత్రిక)

పెద్ద గోల్కొండలోని శ్రీ మంత్ర కన్వెన్షన్ హాల్‌లో షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి కుమార్తె వివాహ వేడుక వైభవంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.జీవితంలో పరస్పర ప్రేమాభిమానాలు, అన్యోన్యతతో ముందుకు సాగాలని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, వారి కుటుంబ సభ్యులను కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి 20వ వార్షికోత్సవ వేడుకలు

మాడుగులపల్లి//నల్గొండ//నవంబర్ 22:(తెలంగాణ పత్రిక):-



మాడ్గులపల్లి మండల పరిధిలోని కేశవ పురం గ్రామంలో ఉన్న శ్రీ అభయాం జనేయ స్వామి 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణం లో ఘనంగా గాయత్రి యజ్ఞం జరిగాయి ఈ సందర్భంగా గ్రామ భక్తులంతా కలిసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం శాస్త్రోక్తం గా యజ్ఞం జరిపించారు పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం అయ్యప్ప, ఆంజనేయ స్వాములు భక్తులందరికీ ప్రత్యేకంగా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి వెంకటరెడ్డితో పాటు బూర రమేష్, నాగేందర్, రవి, టోనీ, శ్రవణ్ రెడ్డి, రాజు, మల్లయ్య, అశోక్, అక్షిత్, నవీన్, పవన్, రాకేష్, రోహిత్, మోహన్, సైదులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన ఆత్మీయ మిత్రులు

- 1984-85 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయతకు నిదర్శనం

పాలకుర్తి నవంబర్ 22(తెలంగాణ పత్రిక):



తమతో కలిసి చదువుకుని, చిన్ననాటి నుంచి ఎన్నో మధుర జ్ఞాపకాలను పంచుకున్న ఆత్మీయ మిత్రుడు గోని దామోదర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై కోమాలో ఉన్న విషయం తెలుసుకున్న 1984-85 పదో తరగతి పూర్వ విద్యార్థులైన చిన్ననాటి స్నేహితులు ఆయనను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి శ్రీనివాసరావు బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి మిత్రులు పాల్గొని స్నేహబంధానికి సరికొత్త అర్థం చెప్పారు. స్నేహం అంటే కేవలం కలిసి నవ్వుకోవడం మాత్రమే కాదు... కష్టకాలంలో కన్నీళ్లు తుడిచి, ఆపదలో అండగా నిలవడం కూడా! ఏళ్లు గడిచినా చెరిగిపోని చిన్ననాటి స్నేహబంధం. ఆపద సమయం లో ఒక్కటై నిలిచిన మానవత్వం నిజంగా అభినందనీయం. గోని దామోదర్ రెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి మన మధ్యకు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నాం.

## జింకలపల్లి స్టేజీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం. ఏఆర్ కానిస్టేబుల్ మృతి

(తెలంగాణ పత్రిక) 22/11/26 జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి



జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం జింక లపల్లి స్టేజీ సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు మల్లకల్ మండల కేంద్రానికి చెందిన ఉప్పరి మల్లేశ్ కుమారుడు భీముడుగా గుర్తించినట్లు సమాచారం. మృతుడు ఎర్రవల్లి పదో బెటాలియన్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదం ఎలా జరిగిందననే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్



## మాజీ ఎంపీడీఓ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ శశిధర్ రెడ్డి

పాపన్నపేట నవంబర్ 22: (తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం ఆర్కేల గ్రామానికి చెందిన మాజీ ఎంపిడిఓ హజముల్లా హుసేని(97) శనివారం రాత్రి మృతిచెందారు. ఆయనకు ఐదుగురు కుమారులు. మూడేళ్ల క్రితం ఆయన భార్య సైతం మరణించింది. వయోభారంతో ఇబ్బందులు పడుతున్న ఆయన మృతి విషయం తెలుసుకొని పలువురు ఆయన కుటింబీకులను పరామర్శించారు. ఆదివారం ఆయనను తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిటీ సభ్యుడు. మాజీ ఎంఎల్ఏ పట్లోళ్ల శశిధర్ రెడ్డి పరామర్శించారు. మెదక్, కుల్చారం, రామాయంపేట మండలాలలో ఆయన చివరగా చేసిన సేవలను గుర్తుచేశారు. నిజాయితీ పరుడైన హజముల్లా హుసేని మరణం పట్ల ఆయన సంతాపం వ్యక్తంచేశారు. వారి కుటింబీకులను పరామర్శించారు.

## నిజాంసాగర్ పరిధిలో ముమ్మరంగా వాహన తనిఖీలు



నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 22

నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనదారుల వద్ద అవసరమైన పత్రాలను పరిశీలిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రహదారి భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఎస్సై శివకుమార్ సూచించారు.

## రామాజీపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం పునరుద్ధరణ కోసం నిధి సేకరణ.



రాయికల్ మండల నవంబర్ 22(తెలంగాణ పత్రిక ):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం పునరుద్ధరణ నిర్మాణం కోసం నిధి సేకరణ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు చేపట్టారు.ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ, ఆలయ నిర్మాణం పునరుద్ధరణ కోసం నిధి సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం పునరుద్ధరణ నిర్మాణం కమిటీ అధ్యక్షులు ఏనుగంటి నరేష్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ వాసరి రవి, ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గోనె విష్ణు, కోశాధికారి మట్టిమల్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి అంబల్ల శివారెడ్డి, వార్డు సభ్యులు తొట్ల విష్ణు,ఎనుగంటి లావణ్య నాగరాజు,కమిటీ సభ్యులు ఎర్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఇంచార్జ్ బి.ఎం. సందీప్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు.



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 22 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఏఐసీసీ ఇంచార్జ్ బి.ఎం. సందీప్ కుమార్ కు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు విమానాశ్రయానికి చేరుకుని . సందీప్ కుమార్ కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయనతో రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు, రానున్న రాజకీయ పరిణామాలపై నాయకులు చర్చించారు. ఆయన రాకతో విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# దామర్లపల్లెలో నిఫ్టెమ్-కుండ్లి గ్రామ దత్తత కార్యక్రమం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి



భారత ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్' (నిఫ్టెమ్-కుండ్లి), ఆహార శుద్ధి రంగంలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు మరియు వ్యాపార అభివృద్ధికి అంకితమైన ప్రముఖ విద్యాసంస్థ. సమాజ సేవ మరియు గ్రామీణాభివృద్ధి పట్ల తమ నిబద్ధతలో భాగంగా, డాక్టర్ ఆసిఫ్ ఇంతెజార్ మరియు డాక్టర్ శీతల్ మార్గదర్శకత్వంలో నిఫ్టెమ్-కుండ్లికి చెందిన 25 మంది విద్యార్థుల బృందం దామర్లపల్లెలో గ్రామ దత్తత కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకోవడం, ప్రధాన సమస్యలను గుర్తించడం మరియు వాటికి స్థిరమైన పరిష్కారాలను అన్వేషించడం ద్వారా విద్యాసంబంధమైన జ్ఞానాన్ని గ్రామీణ ప్రజల అవసరాలతో అనుసంధానించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి తోడ్పడటం, ప్రజల్లో అవగాహన పెంచడం, సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు దామర్లపల్లె ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం నిఫ్టెమ్-కుండ్లి తన బహుళ విభాగాల జ్ఞానాన్ని మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించనుంది. విద్యాజ్ఞానానికి మరియు గ్రామస్థుల అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, విద్యార్థులు మరియు గ్రామస్థుల మధ్య అర్థవంతమైన సహకారాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, చైతన్యవంతమైన మరియు స్వయం సమృద్ధి కలిగిన గ్రామాన్ని నిర్మించడమే ఈ బృందం యొక్క ముఖ్య లక్ష్యం.

# బీసీ జనసమితి సన్నాహక సమావేశం విజయవంతం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



బీసీ జనసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి బీసీ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పలువురు ప్రొఫెసర్లు సైతం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరై తమ విలువైన సమయాన్ని కేటాయించి, కార్యక్రమ విజయానికి సహకరించిన వివిధ జిల్లాల ప్రతినిధులకు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లకు బీసీ జనసమితి సన్నాహక సమావేశ అధ్యక్షులు ఎన్.ఎం. శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల ఐక్యత, హక్కులు, అభివృద్ధి లక్ష్యంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# 500 రోజుల్లో 'కారు' జోరు.. కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్



మళ్లీ అధికార పీఠాన్ని అధిష్ఠించడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. 2028లో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆవారం వరంగల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ జనచైతన్య బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు. ఓరుగల్లు గడ్డపై కిక్కిరిసిన జనసందోహాన్ని ఉద్దేశించి కేటీఆర్ చేసిన ప్రసంగం రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోం.దమ్ముంటే లక్షాధికారులను చేసి చూపించుఎన్నికల వేళ 420 అడ్డగోలు హామీలు గుప్పించి గద్దెనెక్కిన కాంగ్రెస్, ఇప్పుడు ప్రజలను నిలువునా వంచిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ముంటే మహిళలను కోటీశ్వరులను చేయడం పక్కనపెట్టి, కనీసం లక్షాధికారులుగా చేసి చూపించాలని బహిరంగ సవాల్ విసిరారు. ఒకవేళ రాష్ట్రంలోని మహిళలను లక్షాధికారులను చేసి చూపిస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన ప్రకటన చేశారు. ఢిల్లీ పెద్దలకు కాంగ్రెస్ నేతలు గులాంలుగా మారితే, బీజేపీ నేతలు అమిత్ షా కాళ్లు మొక్కుతున్నారని తీవ్రంగా విమర్శించారు. పాలన గాలికొదిలేసిన రేవంత్ రెడ్డి, నిత్యం కేసీఆర్‌ను తిట్టడం, బూతులు మాట్లాడటమే పనిగా పెట్టుకున్నారని, ఆయనవి తుగ్లక్ ఆలోచనలని ఆగ్రహం వ్యక్తం చేశారు.వరంగల్ అభివృద్ధికి గడ్డం అడ్డొస్తోందాఉద్యమ కాలం నుంచి ఓరుగల్లు గడ్డతో తమకు విడదీయరాని అనుబంధం ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. బీఆర్ఎస్‌కు వరంగల్ ఎప్పుడూ అండగా నిలిచిందని, ఇక్కడ నిర్వహించిన ప్రతి సభ చరిత్రాత్మకంగా విజయవంతమైందని తెలిపారు. కరోనా వంటి మహా విపత్తు వచ్చినప్పటికీ కేసీఆర్ హయాంలో ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగలేదని, ఎన్నికల కోసం కేసీఆర్ ఏనాడూ అబద్ధపు హామీలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. వరంగల్‌కు ఐటీ కంపెనీలను తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, భవిష్యత్తులో వరంగల్‌ను అసలైన ఫ్యూచర్ సిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో శరవేగంగా అభివృద్ధి చెందిన వరంగల్ నగరాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. వరంగల్ నగరానికి కాంగ్రెస్ సర్కార్ చేసిందేమిటని, కనీసం ఒక్క పరిశ్రమనైనా కొత్తగా తీసుకొచ్చారా అని సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఐటీ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు.కేసీఆర్ నిర్మించిన కట్టడాలను ప్రారంభించే తీరిక లేదావరంగల్‌లో కేసీఆర్ హయాంలో నిర్మించిన దేశంలోనే అతిపెద్ద ఆసుపత్రిని ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ప్రారంభించలేదని కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం పూర్తయిందని, కేసీఆర్ నిర్మించిన అభివృద్ధి పనులకు కనీసం రిబ్బన్ కట్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కూడా ప్రస్తుత ప్రభుత్వానికి చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. తన గడ్డం చూసి వరంగల్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారా అని ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో హడావుడి చేస్తున్నారని, అసలు ఆ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ లేదని, రాబోయే రోజుల్లో వరంగల్‌దే అసలైన భవిష్యత్తు అని వ్యాఖ్యానించారు.సంక్షేమం సున్నా.. అభివృద్ధి గుండు సున్నాబీఆర్ఎస్ హయాంలో రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్నామని, రైతుబంధు, ఉచిత కరెంట్, సాగునీటి ప్రాజెక్టులతో తెలంగాణ వ్యవసాయాన్ని పండుగలా మార్చామని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏకంగా 4 లక్షల 71 వేల పెన్షన్లను తొలగించి పేదల పొట్ట కొట్టిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమం సున్నాగా, అభివృద్ధి గుండు సున్నాగా మారిందని విమర్శించారు. నాడు కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోతే గోస పడతామని కేసీఆర్ ముందే ప్రజలను హెచ్చరించారని, ఇప్పుడు ప్రజలకు ఆ నిజం బోధపడుతోందని అన్నారు.సొంత పార్టీ నేతలే అవినీతిపై గళమెత్తుతున్నారుకాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి తారాస్థాయికి చేరిందని, తాము ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకుండా ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఈ విషయాన్ని బహిరంగంగా అంగీకరిస్తున్నారని కేటీఆర్ ఎత్తిచూపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డిలే తమ ప్రభుత్వంలో అవినీతి జరుగుతోందని చెబుతున్నారని గుర్తుచేశారు. అంతేకాకుండా మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సైతం ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేశారని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబాల పిల్లల కోసం ఇంటర్మీడియట్ కళాశాలలను తొలగిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.వరంగల్‌లో భారీ చేరికలకు రంగం సిద్ధంవరంగల్‌లో బీఆర్ఎస్ సభకు వస్తున్న ప్రజాదరణ చూసి అధికార పార్టీలో వణుకు మొదలైందని కేటీఆర్ అన్నారు. కాళోజీ కళాక్షేత్రంలో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించి, బీఆర్ఎస్ సభ ఉందని తెలియగానే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని ఆరోపించారు. త్వరలోనే వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయని ప్రకటించారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు మరోసారి బేరీజు వేసుకోవాలని కోరారు. మరో 500 రోజుల్లో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని, 2028లో కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు...

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143